వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 12, మే 2025 | 16 పేజీలు




## పుష్కర పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని మంత్రి అసహనం..!

-రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

16లో..

- రోజురోజుకూ పెరిగిపోతున్న ఉష్ణోగ్రతలు
- ఉదయం ఎండలు... సాయంత్రం వర్షం...
- ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలు
- 42 డిగ్రీలు దాటిన పగటి ఉష్ణోగ్రతలు...



# భానుడి..భగ భగ



రోజురోజుకూ భానుడు ఉగ్రరూపం దాలుస్తున్నాడు. సూర్యుడికి భూమి అతిచేరువగా వచ్చేసిందా... లేదా ఆకాశానికి చిల్లుపడి సూర్యుడి వేడి ఎక్కువ అవుతుందా అనే అనుమానాలను జిల్లా వాసులు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల కంటే కొత్తగూడెంలో ఎండ తీవ్రత మరీ ఎక్కువగా ఉంటుంది. పగటి ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు మించి అధికంగా ఉంటోంది. దీనికి తోడు ఉక్కపోత. ఫ్యాన్లు, కూలర్లు ఎంత సేపు వినియోగించినా కానీ ఎండ వేడిమి తగ్గడం లేదంటూ జనం అల్లాడి పోతున్నారు. సూర్యుడి వేడిమి ఒకవైపు అయితే మరో వైపు అకాల వర్షాలు కూడా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఉదయం ఎండ 42 డిగ్రీలుగా ఉంటే మద్యాహ్నం దాటిన తర్వాత వాతావరణం పూర్తిగా చల్లబడి వర్షాలు వస్తున్నాయి. ఒకే రోజు రెండు రకాల ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ప్రజలు నానా యాతన పడుతున్నారు. వర్షం పడి వాతావరణం చల్లబడింది అనుకునే లోపే ఎండ వేడిమి అధికంగా ఉండటంతో భూమిలో ఉండే వేడి మొత్తం బయటికిరావడంతో జనం మరింత ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు...

హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త:

- రోజురోజుకూ పెరిగిపోతున్న ఉష్ణోగ్రతలు..

రోహిణి కార్తెలో రోళ్లు పగిలేంత ఎండలు వస్తాయని మన పూర్వీకులు చెప్పిన మాటలు ఇప్పుడు నిజమనిపిస్తోందని, ఎందుకంటే పగటి ఉష్ణోగ్రతలు రోళ్లను పగలగొట్టేంత ఎక్కువగా ఉన్నాయంటూ జనం భయాందోళన చెందుతున్నారు. దీనికి తోడు వర్షాలు రావడంతో శరీరం రెండు రకాల ఉష్ణోగ్రతలను స్వీకరించకలేక పరిపరి విధాలుగా అవుతోందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. ఎండ వేడిమికి బయటికి వెళ్లలేకపోతున్నామని, అత్యవసరమైతే ఖచ్చితంగా వెళ్లాల్సిన పరిస్థితి అయితే మాత్రం నానా యాతన

2లో..



## అబ్బురపరిచే శిల్ప సంపదతో ఆకట్టుకునే రామప్ప

- మిస్ వరల్డ్ కంటెస్టెంట్ల రాకతో విస్తరించనున్న రామప్ప ఖ్యాతి
- 14న రామప్పకు 35 దేశాలకు చెందిన మిస్ వరల్డ్ కంటెస్టెంట్ల రాక
- ఇండియా పాకిస్తాన్ల యుద్ధ విరమణతో వీడిన ఉత్కంఠ
- మంత్రి సీతక్క ఆధ్వర్యంలోసుందరీమణులకు ఏర్పాట్లు చేసిన జిల్లా అధికార యంత్రాంగం

*ములుగు, మే11, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని రామప్ప దేవాలయం ఖ్యాతి ప్రపంచ దేశాలకు మరోసారి విస్తరించనుంది. అబ్బురపరిచే శిల్ప సంపదతో ప్రపంచ సుందరీమణులను రామప్ప దేవాలయం ఆకట్టుకోనుంది. శిల్పి రామప్ప చెక్కిన అపురూప శిల్పాలైన నాగిని, రాగిణి లతో పాటు వివిధ రకాల శిల్పాలు చూపరులను

## ప్రభుత్వ బడుల్లో వేసవి శిక్షణ శిబిరాలు

- వ్యక్తిగత నైపుణ్యాలకు సోపానాలు
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా



16లో..




## భానుడి.. భగ భగ

**(మొదటి పేజీ తరువాయి..)**

పడుతున్నామంటూ ప్రజలు చెప్పుకుంటున్నారు. ఎండ వేడిమి రోజురోజుకు మరింత ఎక్కువవుతోంది. ప్రతీ రోజు 42 డిగ్రీలకు మించి ఎండలు దంచి కొడుతుండటంతో చిన్నపిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారు చల్లటి నీడను, చల్లని గాలిని కోరుకుంటున్నారు. గాలిలో ఉన్న తేమశాతం పూర్తిగా తగ్గిపోవడంతో వేడిగాలులు వీస్తున్నాయి. వడగాల్పులకు జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

**– నీళ్ల లేని చలివేంద్రాలు...**

ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో అధికారులు హడావుడిగా చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంతో పాటు ప్రధాన కూడళ్లు, మండల కేంద్రాలు, పంచాయతీ కేంద్రాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేసి ఎండ వేడిమికి ప్రజలకు ఉపశమనం కలిగిస్తున్నామని చెప్తున్నారే తప్ప అక్కడ తాగడానికి చుక్కనీరు కూడా ఉండటం లేదంటూ ప్రయాణీకులు చెప్పుకుంటున్నారు. చలివేంద్రం అంటూ బోర్డులు పెట్టి అక్కడ ఒక పది కుండలు లేదా, పది కూలింగ్ క్యాన్లు పెట్టి అలా అలంకార ప్రాయంగానే ఉంచుతున్నారని, నీళ్ల పోయానికి ఎవరు లేకపోవడం, నీళ్లు అయిన తర్వాత మరలా నీటిని ఏర్పాటు చేయడానికి ఎవరూ లేకపోవడంతో ప్రయాణీకులు దాహార్తిని తీర్చుకోలేకపోతున్నారు. ఒక లీటర్ నీటిని కొనుగోలు చేయాలంటే ఎంత కాదనుకున్నా రూ.20 అవుతోందని, ఒకరిద్దరికి మాత్రమే సరిపోతుందని, ఇక ఫ్యామిలీ మొత్తం బయటికి వస్తే నీళ్ల కోసమే రూ.200 వరకు ఖర్చు అవుతోందని ప్రజలు చెప్తున్నారు. చలివేంద్రాలకు వెళ్లి దాహార్తిని తీర్చుకుందామనుకుంటే అక్కడ నీళ్లు కూడా దొరకడం లేదంటూ ప్రజలు వాపోతున్నారు.

**– 42 డిగ్రీలు దాటిన పగటి ఉష్ణోగ్రతలు...**

గత పదిహేను రోజులుగా జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలు దాటి నమోదు అవుతుండటంతో ప్రజలు నానా యాతన పడుతున్నారు. దీనికితోడు పెళ్లిళ్ల సీజన్ కావడంతో ఉదయం 10 గంటలకే ఇంటి నుంచే వచ్చే వారంతా రోజంతా షాపింగ్ అని, సామాన్లు కొనుక్కోవడం అంటూ రాత్రి వరకు ఉండాల్సి వస్తోందని, చేసేదేమీ లేక ఈ ఎండలోనే బయట తిరగాల్సి వస్తోందని ప్రజలు చెప్తున్నారు. ముహుర్తాలు కూడా ఈ నెలలోనే ఎక్కువగా ఉండటం, జూన్ నెల నుంచి వర్షాలు, ముహుర్తాలు కూడా లేకపోవడంతో ప్రజలంతా ఈ నెలంతా పెళ్లిళ్ల హడావుడిలో బిజీబిజీ అవుతున్నారు. పగటి ఉష్ణోగ్రతలు దంచి కొడుతుండటంతో అధికారులు ప్రజలు సూచనలు చేస్తున్నారు. వైద్యాధికారులకు తమ పరిధిలోని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఎండ దెబ్బ తగిలిన వారు వెంటనే వైద్య పరీక్షలు చేయించుకొని చికిత్స పొందాలని సూచిస్తున్నారు.

# ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి నియోజకవర్గ సమస్యలు

**ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

మెట్‌పల్లి/కోరుట్ల, ప్రభాతవార్త:

రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి కోరుట్ల నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు విన్నవించినట్లు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశానికి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథిగా విచ్చేయగా..ఈ సమావేశంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ నియోజకవర్గంలోని పలు సమస్యలను మంత్రికి విన్నవించినట్లు పేర్కొన్నారు. అందులో భాగంగా..మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ బిల్డింగ్ త్వరగా పూర్తిచేయాలని, ఈ విషయాన్ని అసెంబ్లీలో పలుమార్లు విన్నవించానని గుర్తు చేశారు.మెట్ పల్లి పట్టణంలో నూతనంగా మాతా శిశు సంక్షేమ ఆసుపత్రి నిర్మించాలని,కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అల్ట్రాసౌండ్ స్కాన్ మిషిన్ ఏర్పాటు చేయాలని, అలాగే కోరుట్ల పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి భవనం పూర్తయి నెలలు గడుస్తున్న అందులో వైద్యుల కొరత ఉన్నందున వైద్యులను నియమించాలని కోరారు.మల్లాపూర్, ఇబ్రహీం పట్నం,మెట్ పల్లి,కోరుట్ల నాలుగు మండలాలకు అంబులెన్సులు సమకూర్చాలని,కోరుట్ల పట్టణంలో గల వంద పడకల ఆసుపత్రిలో అవసరమయ్యే పరికరాలను త్వరితగతన అందజేయాలని, నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న హెల్త్ సబ్ సెంటర్ భవనాలను త్వరగా పూర్తి చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే తెలిపారు.



# జీవన్ రెడ్డి సేవలు కాంగ్రెస్ పార్టీకి అవసరం

**కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి పెద్ద దిక్కు**

**జీవన్ రెడ్డి అసలైన కాంగ్రెస్ వాది**

**మేము జీవన్ రెడ్డి శ్రేయోభిలాషులం**

**జగిత్యాలలో మంత్రి దామోదర రాజనర్సింహ**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:


కాంగ్రెస్ పార్టీలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీకి ఆయన పెద్ద దిక్కు అని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా వ్యాఖ్యానించారు.రెండు రోజుల జగిత్యాల జిల్లా పర్యటన నిమిత్తం శనివారం రాత్రి ధర్మపురి విచ్చేసిన మంత్రి రాజనర్సింహా ఆదివారం ధర్మపురి లక్ష్మీ నరసింహా స్వామిని దర్శించుకుని జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వైద్య సేవలు, ఆసుపత్రుల బలోపేతంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇంటికి ప్రభుత్వ విప్‌లు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్‌లతో కలిసి మంత్రి రాజానర్సింహ చేరుకొని కొంత సేపు ముచ్చటించారు.ఈ సందర్భంగా జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్, తాజా మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిల మధ్య వార్ నడుస్తుందన్న ప్రశ్నలకు మంత్రి రాజానర్సింహ సమాధానమిస్తూ మేము జీవన్ రెడ్డి అన్న శిష్యులం, ఆయన కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కు, పెద్ద అసెట్ అంటూ చెప్పారు.అసలు, సిసలైన కాంగ్రెస్ వాది జీవన్ రెడ్డి, మేము ఆయన శ్రేయోభిలాషులము, పార్టీలో అందరికంటే సీనియర్ నాయకులు, పార్టీకి మంచి సలహాలు, సూచనలు ఇస్తారు,మంచి ఆలోచన పరుడని జీవన్ రెడ్డి గురించి మంత్రి రాజానర్సింహ వాస్తవాలను వివరించారు.మేము ఆయన కంటే పార్టీలో జూనియర్లమని స్పష్టం చేశారు.జీవన్ రెడ్డి గురించి పార్టీ ఆలోచిస్తుందని, ఆయనకుమంచి జరుగాలానే ప్రయత్నం చేస్తామని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో దుర్గయ్య, నక్క జీవన్, రఘువిర్ గౌడ్, గుండా మధు, గిరిధర్, బొల్లి శేఖర్, నాగరాజు, తదితరులున్నారు



## వైభవంగా శ్రీ నృసింహుడి జయంతి వేడుకలు

ధర్మపురి,ప్రభాతవార్త:

ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న స్వామివారి నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆదివారం లక్ష్మీ నృసింహుడి జయంతి వేడుకల్ని వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు, వేదపండితులు ఉదయం వేళలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పంచోపనిషత్తులతో అభిషేకం, సహస్రనామార్చన, హారతి తదితర పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళలో స్తంబోధ్వవ పూజా నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో దేవాలయ ప్రాంగణమంతా భక్తుల సందడితో కనిపించింది. రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు స్వామివారిని దర్శించుకుని పూజలో పాల్గొన్నారు.కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ కమిటీ ధర్మకర్తలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది

**వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**

ధర్మపురి, ప్రభాతవార్త:







ప్రజల ఆశీస్సులతోనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న స్వామివారి నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆదివారం నృసింహస్వామి జయంతి కార్యక్రమంలో పాల్గొని, ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.అనంతరం స్థానిక లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ప్రజలు నరకాన్ని చూసారని, వారి పాలన పట్ల ప్రజలు విసుగు చెందారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేస్తుందని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలకులు కేవలం ఆస్పత్రులను నిర్మించి వాటిలో ఎలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయకుండా, సిబ్బందిని నియమించకుండా వదిలేశారని విమర్శించారు. రాష్ట్రంలో మొదటి దశలో 24 ట్రామా సెంటర్ లను ఏర్పాటు చేశామని, రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కుల గణన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందని , ఏ రాష్ట్రంలో సైతం కుల గణన చేయలేదని పేర్కొన్నారు. కుల గణన అనేది కులాలకు సంబంధించిన అంశం మాత్రమే కాదని, కుల గణనతో సామాజిక, ఆర్థిక, రాజకీయ తదితర విషయాల గురించి అవగాహన వస్తుందని అన్నారు.అలాగే ఎస్సీ వర్గీకరణ విషయంలో ఎలాంటి విమర్శలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయడం జరిగిందని అన్నారు. అలాగే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలకులు ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో మాతా శిశు సంక్షేమ ఆస్పత్రి నిర్మాణానికి అనుమతులు మాత్రమే తీసుకువచ్చారని , పూర్తిస్థాయిలో నిధులను కేటాయించలేదని, వైద్యుల నియమాకం,వైద్య సేవలు అందించేలా ఎలాంటి సౌకర్యాలు ఏర్పాట్లు చేయలేదని విమర్శించారు.త్వరలో ప్రభుత్వ సహకారంతో మాత శిశు సంక్షేమ ఆస్పత్రిలో వైద్య సేవలు అందేలా అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, సంగనభట్ల దినేష్, జక్కు రవీందర్, వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, చీపిరి చెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ ఎఫ్ సెట్ లో రాష్ట్రస్థాయి ర్యాంకులు

*కోదాడ, మే 11, (ప్రభాతవార్త):*

రాష్ట్ర ప్రభుత్వం ఇంజనీరింగ్ కోర్సుల మరియు ఫార్మసీ ప్రవేశాల కొరకు మే మొదటి వారంలో నిర్వహించిన టి ఎస్ ఎఫ్ సెట్ ఎంట్రన్స్ ఫలితాలను ఆదివారం విడుదల చేసింది. పట్టణానికి చెందిన రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ర్యాంకులు సాధించారని కళాశాల చైర్మన్ వసంత వెంకటరెడ్డి తెలిపారు. కళాశాలకు చెందిన తిప్పన రోహిత్ రెడ్డి1302,పోసాని వంశీ1881, పల్లా సూర్య ప్రకాష్ 2976, యలగొండ దీపిక 3125, కట్టమూరి కీర్తన 4410, బాణాల మహా శ్రీ కౌశిక్ 4871,కుసుమ విక్షి త 4921, జనగం ఒజస్వి 5472, సయ్యద్ హుజాఫ 5956, కొండ చక్రధర్ గౌడ్ 6338, అక్కినేపల్లి



గగన్ కుమార్ 6482, కుంటి గొర్ల మణికంఠ 6635, షేక్ అంజుమ్7731,బి.శివజ్యోతి7840, షేక్ సమీర్8656, బానోతు మధు ప్రసాద్ 8934, ఇ. సన్నీ 9688 ర్యాంకులు, మెడికల్ విభాగం నుండి సన్నపరెడ్డి సిరి 8245, మహమ్మద్ మొహిసిన్ 9745 ర్యాంకులు సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆమె అభినందించారు. జాతీయ, మరియు రాష్ట్ర స్థాయి ఎంట్రన్స్ ఫలితాలలో రేస్ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని, భవిష్యత్తులో మెరుగైన ఫలితాలు సాధించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఇటీవల ఇంటర్మీడియట్ బోర్డ్ విడుదల చేసిన పరీక్ష ఫలితాలలో కూడా రేస్ కళాశాల నుండి రాష్ట్ర స్థాయి మొదట ర్యాంకు సాధించారని గుర్తు చేశారు. మెరుగైన విద్యను అందించేందుకే నిరంతరం కృషి చేస్తున్నామని , ఉత్తమ ఉపాధ్యాయులతో బోధన చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా కళాశాల ఎక్కడ రాజీ పడకుండా విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## దెబ్బతిన్న కాల్వ లైనింగ్

*నడిగూడెం, మే 11, (ప్రభాతవార్త):*



మండల పరిధిలోని రామాపురం గ్రామ సమీపము నుండి కాగిత రామచంద్రపురం సిక్కులోని బ్రిడ్జి వరకు సాగర్ ఎడమ కాలువ లైనింగ్ దెబ్బతింది. గతంలో కాల్వలైనింగ్ నిర్మాణం చేపట్టినప్పటికీ నాణ్యత లోపం కారణంగా అనతి కాలంలోనే తిరిగి యథాస్థితికి చేరింది. దీంతో సాగర్ ఎడమ కాలువ నీరు విడుదల చేసినప్పుడు కాల్వకట్ట కోతకు గురయ్యే ప్రమాదము ఉంది. అంతేకాకుండా బుంగలు పడే అవకాశాలు కూడా ఉన్నాయి. మండల పరిధిలోని పలు గ్రామాల రైతులు ఎడమ కాలువ కింద ప్రతి సంవత్సరము రెండు పంటలు సాగు చేస్తారు. కాల్వ లైనింగ్ దెబ్బతినడంతో బుంగలు, కాల్వకట్ట కోతకు గురైనప్పుడల్లా నీటి సరఫరా నిలిపివేస్తే రైతులకు ఇబ్బందులు కలగనున్నాయి. వానాకాలంలో రామచంద్రపురం వద్ద కాలువ కట్టతెగి సుమారు రెండు నెలల పాటు రైతులు నష్టపోయారు. మరమ్మతులు జరిపి నీటి విడుదల చేసేసరికి వరి పైర్లు ఎండిపోయే పరిస్థితికి వచ్చాయి. అధికారులు యుద్ధ ప్రాతిపదికపై మరమ్మతులు జరిపించి రైతుల ఇబ్బందులు తీర్చారు. ప్రతి సంవత్సరం వేసవిలో కాల్వ లైనింగ్ పనులు చేపడతారు. ఈ సంవత్సరం మండల పరిధిలో ఎక్కడ కాల్వ లైనింగ్ పనులు చేసిన దాఖలాలు కనిపించడం లేదు. చాలాచోట్ల ఎడమ కాలువ లైనింగ్ దెబ్బతిని వానాకాలంలో సాగర్ నీరు విడుదల చేస్తే దెబ్బతిన లైనింగ్ కారణంగా ఇబ్బందులు ఏర్పడతాయేమోనని రైతుల ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాల్వ కట్టని పటిష్టపరిచి లైన్ నిర్మాణం చేపట్టాలని నడిగూడెం పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ ఎం నరసింహారావు కోరారు.

## సెవెన్ వండర్స్ మిత్రమండలి అన్నదానం

*కోదాడ, మే 11, (ప్రభాతవార్త):*



సెవెన్ వండర్స్ మిత్ర మండలి సభ్యుల సహకారం తో స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని రంగా థియేటర్ ఆవరణలో పేదలకు అన్నదానాన్ని నిర్వహించారు. తమ మిత్రుడు కోటేశ్వర స్వామి జ్ఞాపకార్థం 200 మంది పేదల కడుపు నింపేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినందుకు తమకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పందిరి సత్యనారాయణ యాద సుధాకర్, వెంపటి వెంకటరమణ, పత్తి నరేందర్, సాయి కొత్తూరి శ్రీనివాసరావు, రామ్మూర్తి, వంగవీటి రామారావు, ఫైడిమర్రి సుధాకర్, నారాయణ, శంకర్రావు, సెవెన్ వండర్స్ మిత్ర మండలి సభ్యులు ఆగిర్ మధు, చల్లా అశోక్, రామకృష్ణ, ఎర్ర శ్రీనివాసరావు, అప్పన సతీష్, జగని ప్రసాద్, బెలిదే అశోక్ మహిళలు సునీత, రేఖ రాణి పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



*నడిగూడెం, మే 11, (ప్రభాతవార్త):*

స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో 200405 విద్యా సంవత్సరం లో 10వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. 130 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. చదువుకున్న రోజుల్లో జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చాలాకాలం తర్వాత అంతా ఒకచోట కలుసుకొని ఆనందోత్సాహాలతో సమ్మేళనంలో పాల్గొని గత జ్ఞాపకాలను గుర్తు చేశారు. విద్యా బోధన చేసిన గురువులు రాంరెడ్డి, ప్రతాపరెడ్డి, వెంకట్ రెడ్డి, మిరాజ్ ఉద్దీన్, పద్మ లను ఘనంగా సన్మానించారు. మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవడం ఆనందంగా ఉందని గురువులు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్, దినేష్, నాగార్జున, శివ ప్రసాద్, రామకృష్ణ, పార్వతి, యాకూబ్, జ్యోతి, పా ష, స్వప్న పాల్గొన్నారు.

## కొవ్వొత్తుల ప్రదర్శన

*మునగాల మే 11 (ప్రభాతవార్త)*

మండల పరిధిలోనిబరాకత్ గూడెం లోని శ్రీనివాస్ నగర్ తండాలో ఆదివారం గిరిజన ముద్దు బిడ్డలందరూ ఇండియా యుద్ధంలో అమరులైన జవాన్ నివాళులు అర్పిస్తూ , కొవ్వొత్తు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సత్యసాయి జిల్లాకు చెందిన వ్యక్తి అగ్ని వీర్ మహారాజ్ మురళి నాయక్ జోహార్లు నివాళులర్పిస్తూ వారి యొక్క ఆత్మ శాంతి చేకూర్చాలని గిరిజన ముద్దుబిడ్డలందరూ సంతాపం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో బాణోతు సురేష్ బాబు ,పవన్ నాయక్ మాలు నాయక్, గోపి నాయక్ చరణ్ నాయక్ ,గుణశేఖర్ నితిన్ నాయక్, దేవేందర్ నాయక్ ,లిఖిత్ నాయక్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్లు

*మునగాల మే 11 (ప్రభాతవార్త)*



ఇందిరమ్మ ఇండ్లను అధికార పార్టీ నాయకులు తమకు ఇష్టం వచ్చినట్లు ఇందిరమ్మ కమిటీల పేరుతో ఎలాంటి గ్రామసభలు నిర్వహించకుండా తీర్మానాలు చేసుకొని ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కేటాయిస్తూ, అర్హులకు అన్యాయం చేస్తున్నారని బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉడుం కృష్ణ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గూడు లేని నిరుపేదలు గత రెండు సంవత్సరాలుగా ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురు చూస్తుండగా క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులతో కుమ్మక్కై ఏకపక్షంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. తమ పార్టీకి చెందిన కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయించుకుంటూ గతంలో భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయిన వారికి పలు ప్రమాదాల్లో ఇల్లు కాలిపోయిన వారికి గుడిసెల్లో నివాసం ఉంటుగూడు లేక నిలువ నీడ లేక ఇబ్బందులు పడుతున్న వారికి సైతం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయకుండా అధికారం ఉన్నదని అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారని అన్నారు, ఇంత జరుగుతున్న అధికారులు సైతం నోరు మెదపకుండా అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతూ అర్హులను పక్కనపెట్టి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారని రానున్న కాలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. ఇప్పటికైనా గ్రామీణ ప్రాంతంలో నిరుపేద కుటుంబాలకు చెందిన అర్హులైన వారినిఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.

## అనాధాశ్రమంలో అన్నదానం

*మునగాల మే 11 (ప్రభాతవార్త)*



అనాధాశ్రమం లో అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. నిర్వాహకులు మాట్లాడుతూ మునగాలకు చెందిన గంధం .రాము నాగమణి దంపతుల పెళ్లిరోజు , కుమారుడు సుతిక్ష పుట్టినరోజు సందర్భంగా ముకుందాపురం గ్రామంలోని ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ శుభ కార్య వేడుకలను మానవ మధ్య జరుపుకోవడంతో వారికి ఒక పూట అన్నం పెట్టి పుణ్యం చేసిన వారు అవుతారన్నారు. ఆశ్రమానికి తమ వంతు సహకారాన్ని ఇస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త గంధం. సైదులు శ్రీదేవి మేఘన అభి తదితరులు పాల్గొన్నారు.

## కలకోవ గ్రామస్తునికి రాష్ట్రస్థాయి 27వ ర్యాంక్

*మునగాల మే 11 (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని కలకోవ గ్రామానికి చెందిన బుర్రి. శ్రీనివాసరావు విజయలక్ష్మి ల కుమారుడు బుర్రి .రిషిక్ కుమార్ తెలంగాణ ఎంసెట్ ఎంట్రన్స్ లో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో 27వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాభ్యాసం మునగాల ట్రినిటీ స్కూల్, కోదాడ తేజ టాలెంట్ స్కూలులో ఇంటర్మీడియట్ హైదరాబాదులో విద్యాభ్యాసం కొనసాగించినట్లు తెలిపారు.మంచి ఫలితాన్ని సాధించిన విద్యార్థి రిషిక్ కుమార్ నితల్లిదండ్రులు,బంధువులు, మిత్రులు అభినందించినారు. మారుమూల గ్రామంలో విద్యార్థి రాష్ట్ర 27 ర్యాంకు రావడం పట్ల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా మదర్స్ డే

*నడిగూడెం, మే 11, (ప్రభాతవార్త):*

మండలంలో ఆదివారం మదర్స్ డే ను ఘనంగా జరుపుకున్నారు. తల్లుల ఆశీర్వాదం తీసుకున్నారు. ప్రతి తల్లి తమ పిల్లల ఎదుగుదలకు ఎంతగా శ్రమిస్తుంది. ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటుంది. మొదటగా అధికారికంగా మదర్స్ డే 1914 మే 10న జరిగింది. ప్రతి సంవత్సరం రెండవ ఆదివారం మదర్స్ డే జరుపుకుంటారు. అమెరికాకు చెందిన కాపీ రైటర్ అన్నా జార్విస్ కు మదర్ ఆఫ్ మదర్స్ డే అని పేరు. యుద్ధ సమయంలో తన తల్లి సాగించిన శాంతి ప్రయత్నాలకు గుర్తుగా మదర్స్ డే ను ప్రారంభించింది అన్నా జార్విస్. నేటి సమాజంలో తల్లికి ప్రతి ఒక్కరూ రుణపడి ఉంటారు. తల్లి ప్రేమ రాగము ఆప్యాయతలను వెలకట్టలేము. తల్లి ఉపవాసం ఉండి కూడా పిల్లల క్షేమాన్ని ఆరోగ్యాన్ని కోరుకుంటుంది. మండలంలోని వివిధ గ్రామాలలో మదర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయాల్లో పూజలు నిర్వహించారు. తల్లుల ఆశీర్వాదం తీసుకున్నారు.


**PUBLIC NOTICE**

The General Public are hereby informed that my client G. AKHILESHWAR REDDY, S/o G. Bhaskar Reddy, Aged 33 Years, Occ: Pvt Job, R/o H.No.8-1-401, Divya Nagar, Phase-I, Narapally, Malkajgiri District, was absolute joint owner cum legal heir of agricultural landed property of admeasuring Ac.2.13 Gts in Sy.No.'s 281/E, situated at KILASHAPUR (V), RAGHUNATHAPALLY (M), JANAGOAN DIST TELANGANA STATE and recently my client came to know that my client's sister namely G. ASHWINI got gift settlement deed vide no.5947/2019 Dt: 20-08-2019 in her favour by my client's father without knowledge of my client and my client after knowing this fact sent legal notice to the said G. ASHWINI and also my client taking legal steps against the said G.ASHWINI for cancellation of the gift settlement deed which is on her name and she also executed one agreement of sale to one third person namely G. SATISH and received part of sale consideration amount of Rs.1,00,000/- from him, but the said G. ASHWINI and her father mislead and misguided my client and get the registered gift deed on her name for the said property with wrong boundaries. After that by the verification my client came to know about this fact and now given this public notice to all the public that the said registered gift deed is false and fabricated one and it is not executed with the consent of my client. So here after if any other transactions done by the said G. ASHWINI against the said property through the said gift deed which is shown on her name is not valid in the eye of law and it was treated as null and void and not binding on my client name from today onwards i.e. from this 11th day of MAY 2025 and no claims shall be entertained thereafter with the said G. ASHWINI against the above said schedule of land.

**SCHEDULE OF LAND**

All that agricultural landed property of adm.Ac.2.00 gts in Sy.No.281/E, situated at KILASHAPUR (V), RAGHUNATHAPALLY (M), JANAGOAN DIST TELANGANA STATE.

Sd/- (M. RANGA SWAMY)
Advocate
H.No.8-53/6, DWARAKANAGARM, UPPAL, M.M.DIST, PH.No.9246356399

# కాటారం వార్త

## అగ్నివీర్ మురళి నాయక్ కు అశ్రునివాళి

*మల్హర్ రావు, మే 11, ప్రభాతవార్త*



మండలంలోని అన్సన్ పల్లి గ్రామానికి చెందిన మాజీ సైనికుడు బానోతు రాజ్ కుమార్ ( ఢిల్లీ రాజు) ఆధ్వర్యంలో దేశం కోసం,ధర్మం కోసం,దేశ రక్షణ కోసం,భారతదేశ పౌరుల స్వేచ్ఛ కోసం,నమ్ముకున్న సిద్ధాంతం కోసం,దేశ ప్రజల రక్షణే తన లక్ష్యంగా బోర్డర్ పై సేవలు అందిస్తూ శుక్రవారంతెల్లవారుజామున భారతదేశంపై పాకిస్తాన్ జరిపిన కాల్పుల్లో వీరమరణం పొందిన వీర భరతమాత సైనికుడు మురళి నాయక్ కు ఆశ్రునివాళులు అర్పిస్తూ గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీనిర్వహించారు. గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

*నల్లబెల్లి, మే 11, ప్రభాతవార్త*



దేశంలో ప్రధాని నరేంద్రమోడి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే రైతు వ్యతిరేక విధానాలపై రైతన్నలు ఏకమై ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని రైతు సంఘం మండల నాయకులు బొడిగె సమ్మయ్య అన్నారు. రైతులు వ్యవసాయ కూలీలు దేశవ్యాప్తంగా మే 20 తేదిన జరిగే దేశవ్యాప్త గ్రామీణ భారత్‌బంద్‌ను రైతు సోదరులందరు పాల్గొని జయప్రదం చేయాలని రైతుబందు పోస్టర్ను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నరేంద్రమోడి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే విధంగా ప్రభుత్వ భూములను కార్పొరేట్ శక్తులకు దారదత్తం చేస్తూ పోరాటం చేస్తున్నటువంటి రైతులను అణిచిపెట్టి వ్యవసాయ రంగాన్ని పూర్తిగా సర్వనాశనం చేసేటువంటి విధంగా నరేంద్రమోడి ప్రభుత్వం విధానాలు కొనసాగుతూ ఉన్నాయి. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు కడియాల వీరాచారి, గంగారపు లింగయ్య, కడియాల మనోహర్, పల్లె రవి, మేరకుర్తి సారయ్య, గిరవైన సాంబయ్య, బొడిగ నారాయణస్వామి, కత్తి సమ్మయ్య, బొడిగ కోటి, బొడిగ సిద్దు, గుండేటి బాబు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

*ఖానాపురం, మే 11, ప్రభాతవార్త*



మండలంలోని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తలగంపల రాజశేఖర్ కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు మరణించగా ఆ కుటుంబానికి నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్, ఖానాపురం మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు ఒక క్వింటా బియ్యం అందించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతిపట్ల వారు ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి, ఖానాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు ఎడ్ల బిక్షంరెడ్డి, ఎడ్ల వీరస్వామి, ముడుసు స్వామి, మర్రి వెంకన్న, మర్రి ప్రభాకర్, మర్రి రాజాలు, మర్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ కులస్తులు ఐక్యతను చాటుకోవాలి

### -అధ్యక్షుడు దేవేందర్ ముదిరాజ్

*చెన్నారావుపేట, మే 11, ప్రభాతవార్త*



ముదిరాజ్ కులస్తులు ఎల్లప్పుడు ఐక్యతను చాటుకొని హక్కుల సాధనకు ఉద్యమించాలని మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులిదేవేందర్ ముదిరాజ్ అన్నారు. మండలంలోని లింగగిరి గ్రామంలో మెప జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణముదిరాజ్ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర జనాభలో ముదిరాజ్‌లే ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్నారు. అలాంటి వారు కుల వృత్తులపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. నేటికి ఎంతో మంది పేదరికంలోనే ఉన్నారన్నారు. అందరిని ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు సహకరించాలన్నారు. సమస్యల సాధనకు తమవంతు కృషి చేస్తామన్నారు. అనంతరం జరిగిన శుభకార్యంలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, తాడెం రామచంద్రు, సాదనబోయిన అశోక్, నూనె రంజిత్, అల్లాడి రాజు, కాట శ్రీనివాస్, కాటబోయిన సందీప్, దేనబోయిన అనిల్, పిట్టల జయప్రకాష్, దేవేందర్, ప్రభాకర్, రాములు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధికి కార్యకర్తలే పునాది

*చెన్నారావుపేట, మే 11, ప్రభాతవార్త*



పార్టీ అభివృద్ధికి కార్యకర్తలే పునాధిలాగా పనిచేస్తారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని జీడిగడ్డతండా గ్రామానికి చెందిన భూక్య వినోద్, భూక్య మురళి, భూక్య రాకేష్ భూక్య నవీన్, భూక్య గణేష్‌తో పాటు మరికొంత మంది భూక్య హరీష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపిలో చేరారు. వారందరికి రాణా ప్రతాప్‌రెడ్డి శాలువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడి ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలతో పాటు దేశ సమైఖ్యతకు పాటుపడుతుందన్నారు. ఇందుకు యువకులు ఆకర్షితులై పార్టీలోకి వస్తున్నారన్నారు. గ్రామస్థాయి నుండి పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు దామెరుప్పుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గురిజాల హైస్కూల్‌లో ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

*నర్సంపేట, మే 11, ప్రభాతవార్త*



పట్టణంలోని గురిజాల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2002-2003 సంవత్సరంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఆనాడు తనకు చదువు చెప్పి విద్యా బుద్దులు నేర్పి తమ అభివృద్ధికి దోహదపడిన గురువులను పూలమాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. గురువులతో పాటు కలిసి చదువుకున్న స్నేహితులు అందరు ఇరవై రెండు సంవత్సరాల తరువాత కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్, బ్రహ్మయ్య, సుదర్శన్, ఆనందం, బాబురావు, విజయరాణి, రూపమణి, పూర్వ విద్యార్థులు లింగాపురం మాజీ సర్పంచ్ తప్పెట రమేష్, సొసైటి డైరెక్టర్ ఎడ్ల రవీందర్, నాగరాజు, ముత్యాల శ్రీనివాస్, అన్న రాజశేఖర్, పల్లాటి రమేష్, రాజులపాటి అంజన్, గోవిందు కోటి, ఆరె ప్రభాకర్ మర్ధ శ్రావణ్, అజ్మీర శ్రీనివాస్, సురేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## బాల సంస్కార్‌తో విద్యార్థుల్లో నైతిక విలువలు పెరుగుతాయి

*పర్వతగిరి, మే 11, ప్రభాతవార్త*



బాలసంస్కార్‌తో విద్యార్థుల్లో నైతిక విలువలు పెరుగుతాయని వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు సౌమిత్ర లక్ష్మణచార్యులు అన్నారు. ఆదివారం పర్వతగిరి మండలంలోని కల్లెడనందు కొలను వెంకటేశ్వరస్వామి సన్నిధిలో 15 రోజుల నుండి నిర్వహిస్తున్న బాల సంస్కార్ ఆదివారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందించడానికి బాల సంస్కార్ కార్యక్రమాన్ని పర్వతగిరి రామకృష్ణ సేవా సమితి, సహృదయ సేవాసమితి, కల్లెడ కొలను వెంకటేశ్వరస్వామి సేవక బృందం ఆలయ నిర్వాహక బృందం ఆధ్వర్యంలో గత 15 రోజుల నుండి నిర్వహిస్తుండటం అభినందనీయమన్నారు. విద్యార్థులు త్రికరణ శుద్దిని పెంపొందించుకొని అన్ని రంగాలలో ముందు ఉండాలని సూచించారు. దేశ భక్తి ఏకాగ్రతను పెంపొందించుకునే విధంగా తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఎఫ్ కళాశాల ప్రిన్సిపాల్ జనార్ధన్, శ్రీరామకృష్ణ సేవా సమితి బాధ్యులు చింతపట్ల సురేంద్రరావు, చిదురాల వేణుగోపాల్, జూపూడి రఘు, సేవా సమితి సభ్యులు ప్రతాప్, అనిల్, వినిత్, వెంకటేశ్వరస్వామి నిర్వాహక బృందం అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెం వేదికగా మంత్రిపై లంబడోళ్ళ లడాయి: మోతిలాల్ నాయక్

*లక్ష్మీదేవిపల్లి, మే 11 - ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డు కేంద్రంలో సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సేవాలాల్ బంజారా సంఘం సమావేశానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ బంజారా సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు కొర్ర మోతిలాల్ హాజరై మాట్లాడారు. ఏవేవో హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 17 నెలల కాలం గడుస్తున్న లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. రెడ్డి రాజ్యంలో లంబాడీలకు సముచిత స్థానం ఇవ్వడం లేదని మండిపడ్డారు. కొత్తగూడెం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని లంబాడి సామాజిక వర్గానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. కొత్తగూడెం వేదికగా రెడ్డి రాజ్యంపై లంబడోళ్ళ లడాయి షురూ చేస్తామని చెప్పారు. త్వరలో కొత్తగూడెంలో వేలాది మందితో బహిరంగ సభ, ర్యాలీ నిర్వహిస్తామని హెచ్చరించారు. ఏజెన్సీ జిల్లాలో ఏజెన్సీ చట్టాలపై సామాన్య గిరిజనుడు ప్రశ్నిస్తే అక్రమ కేసుల్లో ఇరికించి జైళ్ళకు పంపిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి చర్యలను తిప్పి కొడతామని అన్నారు. బూర్గంపాడు మండలం సారపాక గాంధీనగర్లో ఓ గిరిజనుడి ఇంటి ఆవరణలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తామంటూ అక్కడ కొంతమంది దాడులకు దిగుతున్నారని చెప్పారు. అంబేద్కర్ మహానుభావుడి విగ్రహ ఏర్పాటుకు కులాల మధ్య చిచ్చు పెట్టడం సరికాదని తెలిపారు. అలాగే కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు పేరుతో గిరిజన తండాల పేద ప్రజలకు ఉపాధి హామీ పథకం లేకుండా చేస్తున్నారని అన్నారు. అధికారంలోకి రాగానే పోడు భూములపై మొదటి సంతకం చేస్తామని చెప్పిన హామీ ఏమైందని దేవా చేశారు. జిల్లాలోని సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర రాజధాని హైదరాబాదులో అగ్గిపుట్టిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు నునావత్ రాంబాబు నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ శ్రీనివాస్ నాయక్, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి నందిని భాయ్, రాష్ట్ర నాయకులు లావుడియా సత్యనారాయణ నాయక్, రాష్ట్ర కోశాధికారి తేజావత్ రవికుమార్ నాయక్, రాష్ట్ర విద్యార్థి భాగం బోడ శ్రీనివాస నాయక్, రాష్ట్ర కార్యదర్శి బట్టు వీరన్న నాయక్, జిల్లా గౌరవ అధ్యక్షులు రమేష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్ నాయక్, జిల్లా కార్యదర్శి ధరావత్ నాగరాజు నాయక్, చంద్రుగొండ మండల అధ్యక్షుడు దేవిలాల్ నాయక్, నాయకులు సీతారాం నాయక్ శంకర్ నాయక్, పురి సింగ్ నాయక్ కృష్ణమూర్తి నాయక్, రేవంత్ నాయక్, సాగర్, శిరీష భాయ్, సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# విష జ్వరాల భారిన పడుతున్న ప్రజలు

## పట్టించుకోని మున్సిపల్ అధికారులు

*(పరకాల ప్రభాత వార్త)*



పరకాల మున్సిపల్ పరిధిలో ఫాగింగ్ జాడ లేదు. పగలు, రాత్రి తేడా లేకుండా దోమలు స్వైర విహారం చేస్తూ కుట్టి చంపుతున్నాయి. దీంతో పట్టణంలోని ఆయా కాలనీల్లో ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారుల నిరక్ష ్యం, సిబ్బంది అలసత్వం కొట్టోచ్చినట్లు కనిపిస్తుంది. మున్సిపాలిటిలో విలీనమైన గ్రామాలతో పాటు పట్టణ కేంద్రంలో ప్రదాన రాహదారుల పక్కన వార్డులలో దోమల నివారణ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానిక ప్రజలు పేర్కోంటున్నారు. పట్టణంలో చాలా రోజుల నుండి ఫాగింగ్ మాటే లేదు. దోమలు చీకటి పడితే చాలు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయని పట్టణ ప్రజలు వాపోతున్నారు. వీటిని అదుపు చేయకపోవడంతో మలేరియా, డెంగ్యూ వంటి విషజ్వరాలు వెంటాడుతున్నాయని బాదితులు వాపోతున్నారు. మురికి కాల్వల్లో చెత్తా చెదారం నిండి ఉండడంతో దుర్వాసన వెదజల్లుతుంది. పలు కాలనీల్లో ఖాళీ ప్లాట్లలో కూడ చెత్తచెదారం నిండి ఉండడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. ఖాళీ ప్లాట్లలో మురికి రాకుండా అధికారులు చూడాలని పలువురు కొరుతున్నారు. వార్డు అధికారులు ఉన్న వీటి గురించి పట్టించుకోవడం లేదని ఆయా వార్డుల ప్రజలు ఆరోపిస్తున్నారు. మరి కొన్ని కాలనీలలో ఖాళీ ప్లాట్లలో పిచ్చి మొక్కలు శుభ్రత లేకపోవడం చెత్తా చెదారంతో పారిశుద్యం అస్తవ్యస్తంగా ఉందని ఆయా కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది పట్టణ కేంద్రంతో పాటు విలీనమైన ప్రాంతాలలో మురికి కాలువలు శుభ్రం చేయడంతో పాటు ఖాళీ ప్లాట్లలో నిండిన చెత్త చెదారం తొలగించి ఫాగింగ్ కొట్టి ప్రజలను విషజ్వరాల బారిన పడకుండా కాపాడాలని స్థానికులు కోరుతున్నారు..

# దళిత కాలనీలపై వివక్ష తగదుడ్రైనేజీ నిర్వాహణలేక ప్రజల అవస్థలు

*.హసన్ పర్తి, మే 11, ప్రభాతవార్త.*



హసన్‌పర్తి మండలం దేవన్నపేట గ్రామంలో బతుకమ్మ కాలనీ2 లో సిసి రోడ్డు వేసి సుమారుగా 5 సంవత్సరములు కావస్తున్న మురికి కాలువలు వెయ్యని కారణం గా కాలనీలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంధని బహుజన దళిత ఫ్రంట్ హనుమకొండ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ అన్నాడు .కాలనీ వాసులతో కలసి పలు డ్రైనేజీలను పరిశీలించిన ఆయన , స్టానిక కార్పొరేటర్ కు పలు మార్లు వినతి పత్రం ద్వారా విన్నవించుకున్నా ఫలితం లేదు అని అన్నారు. ధలిత కాలనీలాలో సీసీ రోడ్డు లు వేసి డ్రినేగి కాలువలు తియ్యక పోవడం వల్ల కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,మోరీలు లేక ఇంటికో గుంత తీస్తే వాటి నుండి వచ్చే ధుర్వాసన,ధోమల వల్ల అనారోగ్యం పాలవుతున్నరని తేలిపారు. అలాగే ధళిత కాలనీ లకు చెత్త బండి వచ్చిన ధాకలా లేధన్నారు.65వ డివిజన్ కార్పొరేటర్ దివ్యరాణి రాజు నాయక్ గారు ఈ డ్రైనేజీ కలువల సమస్యలు తక్షమే పరిష్కరించలని,అలగే వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు ఈ సమస్యల పై దృష్టి సాధించాలని బి డి ఎఫ్ డిమాండ్ చేస్తుందని తెలిపాడు.ఈ కార్యక్రమంలో నేస్తం యుత్ అధ్యక్షుడు సిహెచ్.రాజశేఖర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# 26న జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

*హసన్ పర్తి, మే 11, ప్రభాతవార్త.*

దేశంలో ప్రజాస్వామ్యం లౌకికవాదం రక్షి ంపబడి సామాజిక న్యాయం అందరికీ అందాలంటే బలమైన కమ్యూనిస్టు ఉద్యమం బలోపేతం కావాల్సిన ఆవశ్యకత ఉందని నేదునూరి రాజమోళి తెలిపారు ఆదివారం రోజున హసన్ పర్తి మండలం సుబ్బయ్య పల్లె గ్రామంలో వస్కుల భరత అధ్యక్షతన శాఖ మహాసభ జరిగిన ది. ఈ మహాసభ కు ముఖ్యఅతిథిగా సిపిఐ సీనియర్ నాయకులు నేదునూరి రాజమోళి హాజరై మాట్లాడుతూ మే 26న హసన్ పర్తి హై స్కూల్ ఆవరణంలో గొప్ప బహిరంగ సభ జరుగుతుందని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మే 27 న శుభమస్తు గార్డెన్ లో మహాసభ 300 మంది ప్రతినిధులతో జరుగుతుందని తెలిపారు హనుమకొండ జిల్లా సమగ్ర అభివృద్ధి కొరకు పోరాట రూపకల్పన చేయడం నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా హసన్ పర్తి ని శాసనసభ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినారు .గతంలో హసన్ పర్తి శాసనసభ నియోజకవర్గంగా ఉండేదని పాలకుల యొక్క స్వార్థంతో నియోజకవర్గాన్ని మార్చారని ధ్వజమెత్తారు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్యారెంటీలు ఆటో కార్మికులకు సంవత్సరానికి 15000 విద్యార్థినీలకు స్కూటీలు ఆడపిల్లల పెండ్లికి తులం బంగారం సన్న వడ్లకు 500 బోనస్ వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు డబుల్ పింఛన్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాల వల్ల ఐకెపి



కేంద్రాల్లో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేయలన్నారు మెట్టు శ్యాంసుందర్ రెడ్డి సిపిఐ హసన్ పర్తి మండల కార్యదర్శి మాట్లాడుతూ బలమైన శాఖల నిర్మాణం ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుంది ని అందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు సమావేశమునకు ముందు పుట్ట రాజు జండా ఆవిష్కరణ చేశారు అనంతరం నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరిగినది సుబ్బయ్య పల్లి గ్రామ శాఖ కార్యదర్శిగా పుట్ట రాజు కమిటీ సభ్యులుగా పుట్ట ప్రశాంత్ శేఖర్ పుట్ట లక్ష ్మణ్ పుట్ట మనోజ్ రాళ్ల బండి రాజు సుంచు బన్నీ పుట్ట రవీందర్ చుంచు కొమురయ్య పుట్ట తిరుపతి ఎన్నుకొనడం జరిగింది.

# మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు ఇవ్వద్దు

### మే 14వ తేదీన కలెక్టరేట్ ధర్నాసిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్

*మే 11, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్*

:మధ్యాహ్న భోజన పథకాన్ని హనుమకొండ జిల్లాలో అక్షయపాత్రకు ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారులు నిర్ణయించడాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం హనుమకొండలో కే. శాంత అధ్యక్షతన మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొని రాగుల రమేష్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలకు పైగా మధ్యాహ్న భోజన కార్మికులు విద్యార్థులకి భోజనాన్ని వండి పెడుతూ ఉన్నారని అలాంటిది మధ్యాహ్న భోజన కార్మికులను కాదని జిల్లాలో అక్షయపాత్ర ద్వారా విద్యార్థులకు భోజనాన్ని అందించాలని నిర్ణయించడం కార్మికులను రోడ్డుమీద పడేయడమే అని అన్నారు. ఏండ్ల తరబడి బిల్లులు, వేతనాలు వచ్చినా రాకపోయినా వంట చేస్తున్న కార్మికుల పట్ల అధికారుల నిర్ణయం సరైంది కాదని తక్షణమే ఆ ఆలోచనను విరవించుకొని మధ్యాహ్న భోజన కార్మికులకి ఉద్యోగ భద్రత కల్పించాలని రాగుల రమేష్ డిమాండ్ చేశారు. అధికారుల నిర్ణయాన్ని నిరసిస్తూ రేపు జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులను, కలుస్తామని మే 14వ తేదీన హనుమకొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టనున్నట్టు ఆయన తెలిపారు.ఒక ప్రక్కన కనీస వేతనాలు ఇవ్వాలని మధ్యాహ్న భోజన పథకానికి బడ్జెట్ను పెంచాలని ఆందోళన పోరాటాలు చేస్తుంటే అధికారులు కార్మికుల పొట్ట కొట్టే నిర్ణయాలు చేయడం సరికాదని ఆయన సూచించారు పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని వేడివేడిగా వండి పెడుతున్న కార్మికుల పట్ల అధికారుల నిర్ణయం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నిడిగొండ రజిత యూనియన్ నాయకులు సక్కుబాయి కే.కవిత, స్వప్న, రాణి, విజయ, శారద, వసుంధర,తస్లీమ్,సరిత, రజిత తదితరులు పాల్గొన్నారు.






# సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తివేయాలి

*పరకాల మే 11 (ప్రభాత వార్త)*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తివేసి అర్హులైన ప్రతి ఒక్కరికి రుణాలు వెంటనే అందజేయాలని పరకాల మున్సిపల్ 13వ వార్డు మాజీ కౌన్సిలర్ శనిగరపు రజిని నవీన్ కుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగులు సబ్సిడీ రుణాలు పొందాలంటే సిబిల్ స్కోర్ తప్పనిసరి పెట్టడంతో నిరుద్యోగులు ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఆశలు పెట్టుకుని నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తులు చేసుకుంటే సిబిల్ స్కోర్ నిబంధన పెట్టడం ద్వారా ఎంతోమంది నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలను కోల్పోతారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేయడానికి గతంలో ఏ ప్రభుత్వం పెట్టని నిబంధన పెట్టి నిరుద్యోగ యువత ఆశలపై నీళ్ల జల్లిందన్నారు. నిరుద్యోగులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి సబ్సిడీ రుణాలు అందజేయడానికి ఇలాంటి నిబంధనలు పెట్టకుండా బ్యాంకులకు సంబంధం లేకుండా నేరుగా ప్రభుత్వమే రాజీవ్ యువ వికాసం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సబ్సిడీ రుణాలు అందజేయాలని డిమాండ్ చేశారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

పరకాల మే 11 (ప్రభాత వార్త) కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆదివారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదలైన చెక్కులను రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు పంపిణీ చేశారు. పరకాల మండలానికి చెందిన 26 మంది లబ్ధిదారులకు 9 లక్షల 36 వేలు, పరకాల పట్టణానికి చెందిన 32 మంది లబ్ధిదారులకు 12 లక్షల 16వేల 500రూ, నడికూడ మండలానికి చెందిన 65 మంది లబ్ధిదారులకు 23 లక్షల 30 వేలు, ఆత్మకూరు మండలం చెందిన 43 మందికి 15 లక్షల 13వేల 500 రూ, దామెర మండలానికి చెందిన 36 మంది లబ్ధిదారులకు 10 లక్షల 83వేల 500రూ విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష ్యంగా పని చేస్తుందని అన్నారు. పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించటం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తున్నదన్నారు.ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష ్యమని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం పెద్దపీట వేస్తున్నారని అన్నారు. రైతు బీమా ద్వారా 7.10 కోట్లు ఎల్ వో సి ద్వారా 1.72 కోట్లు, సీఎంఆర్ఎస్ ద్వారా 5.66 కోట్లు, కళ్యాణ లక్షి ్మ ద్వారా 17.21 కోట్లు,11.60 కోట్ల వడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజీ రుణాలు 205.75 కోట్లు, శ్రీనిధి ద్వారా 15.28 కోట్లు రైతు రుణమాఫీ 198.76 కోట్లు తదితర సంక్షేమ పథకాలు నియోజకవర్గ వ్యాప్తంగా అమలు చేస్తున్నామని అన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కూడా మంజూరు చేసి అందించిన సీఎం రేవంత్ రెడ్డికి లబ్ధిదారుల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని,గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు.గత 10 సంవత్సరాల బి ఆర్ స్ పాలనలో తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రముగా మార్చి రాష్ట్రాన్ని దివాలా తీయించడమే కాకుండా నిరుపేదలకు అందించాల్సిన సీఎంఆర్ఎఫ్ లో కూడా అవినీతికి పాల్పడినారు అని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో పార్టీలకు అతీతంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## దళారీలకు ధాన్యం విక్రయించొద్దు



*ఆలేరు, మే 11 ప్రభాతవార్త*

దళారులకు దాన్యం విక్రయించి నష్టపోవద్దని ఆర్డిఓ కృష్ణారెడ్డి రైతులను కోరారు. ఆలేరు వ్యవసాయ మార్కెట్ పరిధిలో ఆలేరు ఎఫ్.పి.ఓ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డిఓ కృష్ణారెడ్డి ఆదివారం ఆకస్మికంగా సందర్శించారు...వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్నీ పరిశీలించిన అనంతరం కృష్ణా రెడ్డి రైతులతో మాట్లాడుతూ రైతులు నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ ధాన్యానికి మద్దతు ధర క్వింటాల్ కు రూ. 2320 ( ఏ గ్రేడ్), సాధారణ రకం వడ్లకు 2300 రూపాయలు పొందాలని కోరారు.ఆలేరు మండలములో మొత్తం 10 ధాన్యం కొనుగోలు కేంద్రాల(ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 7, ఎఫ్. పి. ఓ 3 సెంటర్ల )ద్వారా ధాన్యం కొనుగోలు జరుగుతుందన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రైవేటు దళారులకు అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి తమ ధాన్యానికి మద్దతు ధరను పొందాలని కోరారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతూ రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలని వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను సాఫీగా, సజావుగా జరగడానికి అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్. ఐ. భద్రయ్య, ఏఈఓ శివకుమార్, పి సంస్థ చైర్మన్ వస్పరి స్వామి, చైర్మన్ , కార్తీక్ రెవెన్యూ సిబ్బంది ధాన్యం కొనగోలు కేంద్రం నిర్వాహకులు స్వామి, నందన్, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా భానుచందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

*మోటకొండూర్ మే 11 ప్రభాత వార్త*



చామల ఫౌండేషన్ వ్యవస్థాపకులు చామల భానుచందర్ రెడ్డి జన్మదిన వేడుక సందర్భంగా ఆదివారం భువనగిరి ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మండల కేంద్రంలో జన్మదిన వేడుకలు వారి నివాసంలోఘనంగా నిర్వహించారు అభిమానులు పెద్ద ఎత్తున వారి నివాసానికి తరలి వచ్చారు కేక్ కట్ చేశారు ఆయన అభిమానులు శాలువాతో సన్మానించి జన్మదిన వేడుకలు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా భానుచందర్ రెడ్డి మాట్లాడుతూ తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ మండల ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తన ఫౌండేషన్ ద్వారా పేద ప్రజలకు యువతకు తన వంతు సాయం అందజేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో చామల ఉదయ్ చందర్ రెడ్డి, ప్రముఖ న్యాయ వాది సామ రాజేందర్ రెడ్డి ,చామల సురేష్ రెడ్డి, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## గ్యాస్ సిలిండర్ బాధితులకు అండగా ఉంటాం

## ఎంపి, ఎమ్మెల్యే భరోసా

*తల్లాడ, మే 11, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పాత మిట్టపల్లి గ్రామంలో గ్యాస్ సిలిండర్ సంఘటనలో చనిపోయిన బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఖమ్మం ఎంపి రామసహాయం రఘురామిరెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ హామీ ఇచ్చారు. ఆదివారం గుత్తికొండ వినోద్‌ను పరామర్శించిన అనంతరం నగదు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరిగిన సంఘటన బాధాకరం అని, ప్రతి ఒక్కరు గ్యాస్ సిలిండర్లపై కూడా అవగాహన పెంపొందించుకోవాలని, గ్యాస్ కంపెనీతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మట్టా దయానంద్, భాగం నీరజా చౌదరి, ప్రముఖ కాంట్రాక్టర్ జక్కంపూడి శేఖర్, కాపా సుధాకర్, మీర్జా మైబు, గంగదేవిపాడు సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు, అడపా అనిల్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## రాజపేటలో హనుమాన్ భక్తులకు బిక్ష



*రాజాపేట, మే 11 ప్రభాతవార్త*

రాజపేట మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్ వాణి దంపతులు ఆదివారం మండలంలోని హనుమాన్ మాలాధారణ భక్తులకు అన్న ప్రసాద వితరణ బిక్షా కార్యక్రమాన్ని చేపట్టారు. రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటగా సంధిల రామచందర్ గౌడ్, సంధిల భాస్కర్ గౌడ్, వాణి, సంజవి, భాగ్యరామ్, కుటుంబ సభ్యులు ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ మాల ధారణ గురుస్వామి మంగళంపల్లి పరుశురాములు పూజా కార్యక్రమాన్ని నిర్వహించగా, ప్రజలు మాలాధారణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ స్వామి వారి నైవేద్యాన్ని సాంప్రదాయ బద్ధంగా తీసుకొచ్చి ప్రత్యేక భజనలు, పాటలతో నైవేద్యం ప్రసాదం సమర్పించారు. ఈ సందర్భంగా హనుమాన్ మాలాధారణ భక్తులు సుమారు మూడు గంటల పాటు భక్తి గీతాలను ఆలపించారు. భజన కార్యక్రమం సందర్భంగా గ్రామమంతా ఆంజనేయ స్వామి వారి నామస్మరణలతో మార్మోగింది. సందిల భాస్కర్ గౌడ్ వాణి దంపతులు హనుమాన్ మాల ధారణ భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో 130 కి పైగా హనుమాన్ మాల ధారణ భక్తులు పాల్గొన్నారు. టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, యువజన విభాగ అధ్యక్షులు పల్లె సంతోష్ కుమార్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు మండల ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జశ్వంత్, చెల్మిడి వెంకటేష్, రాజయ్య, మహేందర్, శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు ఉప్పల రమేష్, నంగునూరు రాజు, పెద్ది సంతోష్, బెజగం శేఖర్, ఉప్పల శ్రీనివాసులు తదితరులు ఉన్నారు. కార్యక్రమం సందర్భంగా సందుల భాస్కర్ గౌడ్ వాణి దంపతులను ఆలయ పక్షాన ఘనంగా సత్కరించారు.

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి కి ఆహ్వాన పత్రిక అందజేత

*రాజాపేట మే 11 ప్రభాతవార్త*



కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఆదివారం ఆహ్వాన పత్రికను ఇంజ మహేష్ మాదిగ అందజేశారు. ఈనెల 21 బుధవారం బూడిద లక్ష్మి శ్రీనివాస్ ఏకైక పుత్రిక బూడిద దీపిక వివాహ మహోత్సవం ఉన్నందున.. వివాహ మహోత్సవానికి రావాలని, మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి కి ఆహ్వాన పత్రిక ను మహేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బూడిద శ్రీనివాస్, ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బూడిద భాస్కర్, మంద భాను తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయాలు.

*ఆలేరు మే 11 ప్రభాతవార్త*

హైదరాబాదు వరంగల్ జాతీయ రహదారిపై ఆలేరు శివారులో చౌదరి దాబా వద్ద రెండు ఆటోలు ఎదురెదుగా ఢీకొట్టడంతో ముగ్గురికి గాయాలయిన సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది.



ఆలేదు పోలీస్ ఎస్ హెచ్ ఓ ఎం. కొండల్ రావు తెలిపిన వివరాల ప్రకారం. కుందారం గ్రామానికి చెందిన చింత ప్రభాకర్, లక్ష్మి, అన్నపూర్ణమ్మ హైదరాబాదులో బంధువుల పెళ్లికి హాజరయ్యేందుకు ఆటోలో బయలు దేరారు. వీరి ఆటో ఆలేరు శివారులోని చౌదరి దాబా సమీపంలోకి చేరి క్రమంలో ఎదురుగా వస్తున్న మరో ఆటో ఢీకొట్టింది ఈ సంఘటనలో ప్రభాకర్, లక్ష్మి, అన్నపూర్ణమ్మకు గాయాలు కాగా ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అనంతరం మెరుగైన వైద్యం కోసం జనగామ ఆసుపత్రికి తరలించారు. చింత వెంకటేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ హెచ్ ఓ చెప్పారు

## మృతుని కుటుంబానికి పరమేష్ సాయం



*రాజాపేట, మే 11 ప్రభాతవార్త*

బేగంపేట గ్రామానికి చెందిన పోకల మల్లయ్య మరణించగా కుటుంబానికి ఆదివారం జెల్ల పరమేష్ యువసేన తరపున 6500 విలువ చేసే నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జెల్ల పరమేష్, యువసేన సభ్యులు కొండల్ రెడ్డి, ,జెల్ల కర్ణకార్ ,, నగేష్, ఉప్పలయ్య, పులి సత్తయ్య ,నీలా బాలయ్య,వంశీ,సంతోష్ రెడ్డి,నాగరాజు గణేష్,మనోహర్ తదితరులు పాల్గొన్నారు

## రఘునాథపురం ఏబీవీపీ నూతన కమిటీ ఎన్నిక



*రాజాపేట, మే 11 ప్రభాతవార్త*

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాజాపేట శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రఘునాథపూర్ గ్రామంలో ఏబీవీపీ నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ బండి కింది అరవింద్ గౌడ్ పాల్గొన్నారు. అరవింద్ గౌడ్ మాట్లాడుతూ ఏబీవీపీ అంటే విద్యార్థి పరిషతే కాదని, దేశం కోసం ధర్మం కోసం పోరాడే సంస్థ అన్నారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ కమిటీ ఏకగ్రీవంగా ఎంపిక జరిగింది. రఘునాథపురం ఎబివిపి గ్రామ శాఖ అధ్యక్షుడిగా బత్తిని లక్ష్మణ్, జాయింట్ సెక్రటరీగా యుగేందర్, ఎస్ ఎఫ్ డి కన్వీనర్ గా కార్తీక్, ఓఎస్ఎఫ్డి కన్వీనర్ గా వినయ్ కుమార్, సందీప్ గణేష్, దుర్గాప్రసాద్, శివ సాయి, మహేష్ ప్రేమ్, అర్జున్ బాలు, రాము లను ఎన్నుకున్నారు. రఘునాథపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ తనకు గ్రామ శాఖ బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ మంచి కార్యక్రమాలు నిర్వహిస్తానన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ అరవింద్ గౌడ్ కి ధన్యవాదాలు తెలిపారు.



## ఇండియన్ ఆర్మీకి మద్దతుగా ఆలయాల్లో పూజలు

*రాజాపేట, మే 11 ప్రభాతవార్త*

ఇండియా పాకిస్థాన్ ల మధ్య జరుగుతున్న యుద్ధంలో ఇండియన్ ఆర్మీ కి మరింత శక్తి చేకూరాలని శక్తి చేకూరి శత్రు నాశనం చేయాలని భగవంతున్ని ప్రార్థిస్తూ ఆదివారం పాముకుంట గ్రామంలో వీరభద్ర ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాకల్ల నవీన్ , గొడుగు రాజు, లీలం సాగర్, బత్తిని వర్షిత్, నాయిని ప్రశాంత్, బత్తిని గణేష్ పాల్గొన్నారు. రఘునాథ్ పురం గ్రామంలో లక్ష్మీ నరసింహస్వామి జయంతి సందర్భంగా వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గ్రామ ప్రజలు, భక్తులు భారతదేశము శాంతితో సౌక్యాలతో విశ్వ గురువుగా ఎదగాలని ,యుద్ధంలో విజయం సాధించాలని , సనాతన ధర్మం విశ్వవ్యాప్తంగా వర్ధిల్లాలని ,వీర జవానులకు జయము కలిగాలని, ప్రజా పాలకులు ధర్మ స్థాపన చేస్తూ పరిపాలించాలని , కలియుగ వెంకటేశ్వర స్వామిని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి, ఎంపి, ఎమ్మెల్యే

*తల్లాడ, మే 11, ప్రభాతవార్త*

మండల పరిధిలోని నారాయణపురం, మల్లారం గ్రామాల్లో నూతన వధూవరులను రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపి రామ సహాయం రఘురామిరెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆశీర్వదించారు. నారాయణపురంలో, మల్లారంలో జరిగిన కార్యక్రమాల్లో నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.

# బోనస్ ఇస్తేనే,,,తునికాకు సేకరిస్తాం,,!!?

**తునికాకు బహిష్కరించిన**
**బందాల, లింగాల గ్రామాలు**
**ఫారెస్టు అధికారులు ఆదివాసిలతో**
**చర్చలు విఫలం**
**తలపట్టుకున్న తునికాకు**
**కాంట్రాక్టర్లు,**
**తాజాగ అదే బాటలో కట్టు**
**నర్సాపురం,బహిష్కరణ**

*తాడ్వాయి(ప్రభాతవార్త) (మే 11)*

బోనస్ డబ్బులు ఇస్తేనే తునికాకు సేకరిస్తాం లేకపోతే లెదని బందాల, లింగాల గ్రామాల బహిష్కరించారు. తునికాకు సేకరణ ప్రారంబమై మూడురోజులు కావస్తుంది. ఆమెను గ్రామాల పెద్దలు పిల్లలు మహిళలు కట్టుబాట్లుపై పట్టుబట్టారు. ఈవిషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తాడ్వాయి మండలం పరిదిలోని అడవిలో ఉంటున్న బందాల, లింగాల గ్రామాలలో చోటుచేసుకుంది. తునికాకును ప్రారంబించేందుకు కాంట్రాక్టర్లు గురువారం వెళ్లారు. తునికాకు వెల్లమని తేల్చిచెప్పారు. ఈ మాటవినగానే కాంట్రాక్టర్లకు గుండెలు పగిలినట్లుయింది.ఎందుకని ఈవిదంగా



అంటున్నారని అడిగారు. 2011 నుంచి ఇప్పటికి తునికాకు బోనస్ డబ్బులు ఒక్కొక్క ఇంటికి 50 ,వేలనుంచి 3,,4లక్షల దాకా రావాల్సి ఉంది. మళ్లీ తునికాకు కోయమని ఏ మొఖం పెట్టుకుని వచ్చారని అగ్రాహ్యమైన వ్యక్తం చేశారు. బోనస్ వచ్చేవిషయం కాంట్రాక్టర్లకు తెలియకు అయోమయంలో పడ్డారు. ఇక్కడినుంచి వెల్లండి .లేకుంటే బాగుండదని మండిపడ్డారు.అని అటవీశాఖ అధికారులను ప్రశ్నించారు. మండలంలోని బందాల, లింగాల ఈ రెండుగ్రామాలలో తునికాకు సేకరణ నిలిపివేసిన విషయం ములుజిల్లాలో కలకలం రేపింది. ఒక్కోక్క ఇంటికి లక్షలాది రూపాయల అదాయం వచ్చేది, పోగొట్టు కున్నామన్నారు.,ఈవియం ఫారెస్టు అధికారులకు చెప్పారు. తునికాకు సేకరణకు వెల్లమని గిరిజనులు మూకుమ్మడిగా గ్రామస్తులంతా ఏకమై కాంట్రాక్టర్లతో తెగేసి చెప్పారు. చేసేదేమి లేకవెనుదిరిగి వచ్చారు. తునికాకు బోనస్ ఇస్తేనె తునికాకు సేకరణకు వెల్లమని అంటున్నారు. ఈవిషయాన్ని కాంట్రాక్టర్లు ఫారెస్టు అధికారుల దృష్టికి తీసుకెల్లారు .మధ్యవర్తులుగా ఆ గ్రామాలకు వెల్లారు. బందాల,లింగాల గ్రామాలకు వెల్లమని,,ఏమేరకు జరుగుతుందో వేసిచూడాల్సిందె అంటున్నారు మధ్యవర్తిత్వం చర్చలు విఫలం,,!!ఫారెస్టు అధికారులు బందాల వెల్లి గిరిగజనులతో జరిపిన చర్చలు విఫలమయ్యాయి. బందాల, లంగాల గ్రామాల గిరిజనులను సమావేశ పరవారు సాధ్యమైనంత వరకు మాట్లాడారు, బోనస్ డబ్బులు ఇస్తెనె తునికాకు తెస్తామన్నారు. ఇప్పుడు మళ్లి వెల్తితె పాత డబ్బులు ఏవరిస్తారని ప్రశ్నించారు. ఈ ఒక్క సారిచూడమని బ్రతిమిలాడితే చివరికి పెద్దలు ఒప్పుకున్నారు వచ్చెనెలలో బోనస్ డబ్బులు వచ్చేవిధంగా చూస్తామన్నారు. నర్సాపురంలో తునికాకు బహిష్కరణ,,!!మండలంలోని నర్సాపురంలో తాజాగా తునికాకు సేకరణ బహిష్కరణ చేశారు. ఇక్కడకుడ బోనస్ డబ్బులే కారనమయింది. ఫారెస్టు అధికారులు ఎతఅచెప్పిన వినలేదు. కాంట్రాక్టర్లను ఊరిలోకి కూడరానివ్వలేదు. ఫారెస్టు అధికారులు ఇక్కడ ఒక్క క్షణం కూడ ఉండవద్దని హెచ్చరించడంతో వెల్లిపోయారు. దామెరవాయి, బయ్యక్కపేటలో సైతం బహిష్కరించారు.

## హనుమాన్ స్వాముల పాదయాత్ర

*ప్రభాతవార్త ఏటూర్ నాగారం:*



మండల కేంద్రంలోనిరామాలయం కుటీరంఆధ్వర్యంలో అంజన్న స్వాములు 25 మంది మంగపేట మండలంలోని మల్లూరు శ్రీ లక్ష్మీ నృసింహస్వామి దేవాలయమునకు పాదయాత్రగా ఆదివారం బయలుదేరారు.. ఈ సందర్భంగా హనుమాన్ మాల ధారణ స్వాములు హనుమాన్ జండాలను చేత భూని జైశ్రీరామ్ అంటూ పురవీధుల గుండా పాదయాత్ర కొనసాగించారు ఈ కార్యక్రమంలో గురు స్వాములు నకరబోయిన రమేష్ గాడి చర్ల సాంబయ్య , మాచర్ల వెంకటేశ్వర్లు లక్క మహేష్, ఇర్సవడ్ల సంతోష్, సిద్దు, మండల నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## దామెరవాయులో విద్యుత్ లైన్ మరమ్మత్తులు,,!!

**తాగునీటిబోరుకు కరెంటు సౌకర్యం,**
**ట్రాన్స్ కో సిబ్బంది,పంచాయతీ కార్యదర్శి కృషితోనె,**
**హర్షం వ్యక్తంచేసిన గ్రామస్తులు**

*తాడ్వాయి ప్రభాతవార్త మే 11*

మండలంలోని దామెరవాయిలో విద్యుత్ లైన్ మరమ్మత్తులు చేపట్టారు. పదేండ్లకాలంగా ఈపనులు పెండింగులో ఉన్నాయి. బోరునుంచి నీళ్లరాక రైతులు ఇబ్బందులు పడేది. ఎవరుపట్టించుకోలేదు. ఈవిషయాన్ని ఇంచార్జికార్యదర్శి చందూలాల్ దృష్టికి గ్రామస్తులు తీసుకెల్లారు. అదేవిదంగా ట్రాన్స్ అధికారి హరీష్ కు తెలిపారు. సమస్యకు పసిస్కారం లభించింది. అధికారులు ఇద్దరు పూనుకుని పనులను చేయించుటకు ముందుకు వచ్చారు. మూడురోజుల పాటు ఈపనులను దగ్గర ఉండి చేయించారు .కష్టమైన పనులే అయినప్పటికి, ఎండతీవ్రత ఉన్నప్పటికి కరెంట్ స్తంబాలు వేయించి, తీగెలను లాగించారు. కరెంటు సరఫరాను బోరుకు ఇచ్చారు. సమస్య పరిస్కారం అయింది. గ్రామస్తులు హర్షం వ్యక్తంచేశారు .పదేండ్లుగా ఈసమస్యతో ఇబ్బందులు పడ్డామన్నారు. కరెంటు సారు హరీష్ కార్యదర్శికి కృతజ్ఞతలు తెలిపారు.

## అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

**ఫీల్డ్ లోకి వెళ్ళి అధికారులు పరిశీలించి ఇవ్వాలి**
**గుగ్గిళ్ళ సురేష్.**

*మంగపేట మే11, ప్రభాత వార్త*



మంగపేట మండలం లోని ఇరవై ఐదు గ్రామ పంచాయతీలలో నివసిస్తున్నటువంటి ఎస్సి ఎస్టీ కులాకు నిరుపేదలను గుర్తించి ఇండ్లు లేని వారికి రాజకీయ జోక్యం లేకుండా అధికారులు ఫీల్డ్ సర్వే చేసి ఇండ్లు కేటాయించాలి మరియు రేకుల వేసుకొని గోడలవలే భరకాలు కట్టుకొని కుటుంబాలు నివసిస్తున్నటువంటి వారికి మాత్రమే ఈ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి అని రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ స్పందించి మంగపేట మండలం లోని మంగపేట మండల కేంద్రం లో దళిత గిరిజన నాయకులు హాజరైనారు ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ల సురేష్ మాదిగ మాట్లాడుతూ మండలం లోని ఇరవై ఐదు గ్రామ పంచాయతీల నుండి వచ్చిన లిస్ట్ పేర్లను అధికారులు పరిశీలించి ఇండ్ల దగ్గరికే వెళ్లి చూచి ఆ ఇండ్లను చూచిన తరువాత వచ్చిన పేర్లను సెలక్ట్ చేయాలి లేకుంటే ఇండ్లు లేని పేదవారికి అన్యాయం జరుగుతుంది ప్రభుత్వం ఇస్తున్నది పేద వారికే మాత్రమే ఇవ్వాలి ఇవ్వని యడల ఇండ్లు కట్టుకునుటకు పేద కుటుంబాలు ఇండ్లు కట్టుకొనుటకు దూరంమోతారు అని దళిత గిరిజన నాయకులు డిమాండ్ చేస్తున్నారు ప్రభుత్వం ఇచ్చే పథకాలు ముందుగా నిరుపేద కుటుంబాలకు మాత్రమే చెందాలి అని డిమాండ్ ఈ కార్యక్రమం లో దళిత గిరిజనులు పాలుగోన్నారు ముఖ్యం గా ఉద్యోగంలు మరియు బిల్డింగులు ఉన్న వారి పేర్లను వచ్చిన లిస్ట్ లో తొలగించాలి అని లంజపెల్లి సారయ్య మాదిగ గుండేటి జంపయ్య లంజపెల్లి చిన్న శ్రీను మాదిగ పాలుగోన్నారు.

## ఏటూరునాగారం వార్త

## కవితక్క పర్యటనను విజయవంతం చేయాలి

**ములుగు మాజీ జెడ్పి చైర్మన్ బడే నాగజ్యోతి**

*ములుగు, మే 12, ప్రభాత వార్త :*



టీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత ఈనెల 12వ తేదీన ములుగు జిల్లా పర్యటన వస్తున్న సందర్భంగా కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని టీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సందర్భంగా కవిత పర్యటన వివరాలను ఆమె మీడియాకు విడుదల చేశారు.మే 12వ రోజు 12:00 గంటలకు గట్టమ్మ దేవాలయం దర్శనం .12:40 గంటలకు వెంకటాపురం మండలంలోని రామంజపురం గ్రామంలో ఎరుకల నాంచారమ్మ కళ్యాణ మహోత్సవానికి హాజరు. మధ్యాహ్నం 1:25 గంటలకు రామప్ప దేవాలయంలోని రామలింగేశ్వరుని దర్శించుకుంటారు.ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క ములుగు జిల్లాకు విచ్చేయుచున్న సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు, పిఏసిఎస్ చైర్మన్లు, మాజీ ఆత్మ చైర్మన్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పిఏసిఎస్ డైరెక్టర్లు, వార్డు మెంబర్లు, భారత జాగృతి సభ్యులు, కార్యకర్తలు, నాయకులు, భారీ సంఖ్యాలో హాజరై కార్యక్రమం విజయవంతం చేయాల్సిందిగా మనవి. 12:00 గంటలకు గట్టమ్మ దేవాలయం వద్దకు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు చేరుకొని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క కి ఘన స్వాగతం పలకాల్సి ందిగా కోరుతున్నాను.

## భాదిత కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర మంత్రి సీతక్క

*ములుగు, మే 11, ప్రభాతవార్త :*



ములుగు మండలం పందికుంట (భూపాల్ నగర్ ) కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండ యాదగిరి తండ్రి ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఇదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్ల కోమల్ రెడ్డి అనారోగ్యం తో బాధపడుతుండగా వారిని పరామర్శించి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు ములుగు మండలం కొత్తూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్ రావు తండ్రి ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ది స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి దాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అబ్బురపరిచే శిల్ప సంపదతో ఆకట్టుకునే రామప్ప

**మిస్ వరల్డ్ కంటెస్టెంట్ల రాకతో ప్రపంచ దేశాలకు విస్తరించనున్న రామప్ప ఖ్యాతి**

**14న రామప్పకు 35 దేశాలకు చెందిన మిస్ వరల్డ్ కంటెస్టెంట్ల రాక**

**ఇండియా పాకిస్తాన్ల యుద్ధ విరమణతో వీడిన ఉత్కంఠ**

**మంత్రి సీతక్క ఆధ్వర్యంలోసుందరీమణులకు ఏర్పాట్లు చేసిన జిల్లా అధికార యంత్రాంగం**

*ములుగు, మే11, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని రామప్ప దేవాలయం ఖ్యాతి ప్రపంచ దేశాలకు మరోసారి విస్తరించనుంది. అబ్బురపరిచే శిల్ప సంపదతో ప్రపంచ సుందరీమణులను రామప్ప దేవాలయం ఆకట్టుకోనుంది. శిల్పి రామప్ప చెక్కిన అపురూప శిల్పాలైన నాగిని, రాగిణి లతో పాటు వివిధ రకాల శిల్పాలు చూపరు లను కట్టిపడేస్తాయి. ఈనెల 14న ప్రపంచ సుందరీమణులు రామప్ప దేవాలయానికి రావడంతో జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులు ఈ దేవాలయం చారిత్రక వివరాలు తెలుసుకోవడానికి ఉవిళ్ళు ఊరుతున్నారు. గత సంవత్సరం రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు రావడంతో రామప్ప దేవాలయం గొప్పతనం ప్రపంచ దేశాలలో ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి నిత్యం వదుల సంఖ్యలో ప్రపంచ పర్యాటకులు రామప్ప దేవాలయానికి వచ్చి రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని, అబ్బురపరిచే శిల్ప సంపదను తనివితీరా తిలకిస్తున్నారు. ఈ క్రమంలో ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి సుమారు 35 దేశాల నుంచి మిస్ వరల్డ్ పోటీల కంటెస్టెంట్లు సాయంత్రం రానున్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు రామప్ప దేవాలయానికి ఎవరిని అనుమతించరు. వీరితో పాటు వ్యక్తిగత సహాయకులు ఫోటో వీడియో గ్రాఫర్లు తదితరులు సుమారు 200 మందికి పైగా వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రపంచ సుందరి మణులు వస్తున్న సందర్భంగా 14న రామప్ప సందర్శనకు టూరిస్టుల రాకను నిలిపివేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. మిస్ వరల్డ్ కంటెస్టు 14వ తేదీ సాయంత్రం 5:15 నిమిషాలకు ఆలయానికి మిస్ వరల్డ్ టీం బస్సులో చేరుకుంటారు. 5:20 గంటలకు రామప్పలో ఏర్పాటు చేసిన స్టాళ్ల వద్ద పూజా సామాగ్రి కొనుగోలు చేసి 5:25 గంట లకు ఆలయం వద్ద గిరిజన నృత్యంతో కళాకారులు స్వాగతం పలకనున్నారు. 5:30 గంటలకు పూజారులు పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికి సాధారంగా దేవాలయంలోకి ఆహ్వానిస్తారు. 5:35 గంటల నుంచి 6:25 గంటల వరకు మూలవిరాట్ రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని శిల్పకళా సంపదను తిలకిస్తారు. రామప్ప దేవాలయ విశిష్టత గురించి టూరిజం గైడ్లు అందాల భామలకు వివరిస్తారు.



సాయంత్రం 6:30 గంటల కు రామప్ప ఉద్యమంలో ఏర్పాటు చేసిన వేదిక వద్ద సాంస్కృతిక కార్యక్రమాలను అలేఖ్య పుంజాల బృందంతో క్లాసికల్ డాన్స్, రాత్రి 7 గంటలకు పేరిని నృత్య ప్రదర్శన, 7:25 గంటలకు మిస్ వరల్డ్ టీం కంటెస్టులకు ప్రముఖులతో సత్కారం చేయనున్నారు. 7: 35 గంటలకు ముఖ్య అతిథి ప్రసంగం 7:42 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు ముగుస్తాయి. రామప్పలో రెండున్నర గంటల పాటు పర్యటించిన అనంతరం మిస్ వరల్డ్ కంటెస్టు రాత్రిపూట భోజనం చేసి హైదరాబాద్ కు తిరుగు ప్రయాణం అవుతారు. వివిధ దేశాల నుంచి వచ్చే ప్రపంచ సుందరీమణులు తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ కు చేరుకోవడం జరుగు తుంది. హైదరాబాద్ కు చేరుకున్న అందాల భామలు చార్మినార్ ను సందర్శించుకొని అక్కడి నుండి నేరుగా వరంగల్ లోని భద్రకాళి దేవాలయం ఓరుగల్లు కోట లను దర్శించుకుని, సాయంత్రానికి రామప్ప దేవాలయం చేరు కోనున్నారు. ప్రపంచ సుందరీమణుల రాక కారణంగా మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ జిల్లా అధికారులు పోలీసు యంత్రాంగంతో సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేసి, వచ్చే అందాల భామలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే రామప్ప దేవాలయం పరిసరాలు, పాలంపేట ప్రాంతాలలో పోలీసుల భారీ బందోబస్తు నడుమ ఉంది. పోలీసు, రెవెన్యూ, పంచాయత్ రాజ్, టూరిజం శాఖల ఆధ్వర్యంలో ప్రపంచ సుందరీమణులకు ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. రామప్పల్లో నిర్వహించే ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా అధికార యంత్రాంగం ఎప్పటికప్పటికీ పర్యవేక్షి స్తున్నారు.

# 13వ తేదీ నుండి ఉపాధ్యాయులకు శిక్షణ ప్రారంభం

**జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని**

*ములుగు, మే 11, ప్రభాతవార్త :*

పాఠశాల విద్యాశాఖ తెలంగాణ ప్రభుత్వం వారిచే ఉపాధ్యాయులకు వేసవిలో నిర్వహించనున్నటువంటి ఉపాధ్యాయ శిక్షణ కోసం ములుగు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు, వివిధ సబ్జెక్టులకు కేటాయించబడిన షెడ్యూల్ ను అనుసరించి వారి వారి తేదీలలో ఉపాధ్యాయులు విధిగా శిక్షణ కార్యక్రమానికి హాజరుకావాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని గారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 13వ తేదీ నుండి స్కూల్ అసిస్టెంట్ గణితము, సోషల్ మరియు ప్రాథమిక పాఠశాల ఎస్జీటీ లకు తెలంగాణ మోడల్ స్కూల్ చల్వాయి యందు మరియు స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్, స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చల్వాయి యందు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడుతుందని కావున ప్రతి ఒక్కరూ ఉదయం 9:30 నుండి సాయంత్రం 5:30 వరకు విధిగా హాజరు కావాలని వారు అన్నారు.



శిక్షణకు హాజరయ్యే ఉపాధ్యాయులకు భోజన వసతి ఏర్పాటు చేయబడుతుందని, ప్రతిరోజు స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ ద్వారా అటెండెన్స్ టైం ఇన్ టైం అవుట్ వేయవలసి ఉంటుందని వారు తెలిపారు. ప్రతి ఒక్కరి అటెండెన్స్ ఏ సమయానికి వచ్చారు. ఏ సమయానికి వెళ్తున్నారు. అనేది ఆప్ లో రికార్డ్ అవుతుంది. మరియు ఏ ఒక్కరికి కూడా శిక్షణ నుండి మినహాయింపు లేదు. కావున ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు శిక్షణకు హాజరుకావాలని తదనుగుణంగా డీఈవోలు తమ పరిధిలోని ఉపాధ్యాయులకు సమాచారం ఇస్తూ శిక్షణ కార్యం కార్యక్రమానికి హాజరయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. 13వ తేదీ నుండి ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ఆదివారం రోజు సంబంధిత డీఆర్పీలు మరియు సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు, డిఎస్ఓ మరియు కార్యాలయ సిబ్బందితో డీఈవో జూమ్ సమావేశం ద్వారా ఏర్పాట్లను పర్యవేక్షి స్తూ డి ఆర్ పి లకు పలు సూచనలు చేయడం జరిగింది. 13 నుండి 17 వరకు శిక్షణ తీసుకున్నటువంటి ఎస్జీటీలు 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు అన్ని మండలాలలో మండలంలోని మిగతా ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తారని, మిగతా సబ్జెక్టులు అయినటువంటి తెలుగు, హిందీ, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం మరియు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు ఈనెల 26 నుండి 30 వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు వారి యొక్క బోధన మెలకువలను మెరుగు పరుచుకోవడంతోపాటు క్షేత్రస్థాయిలో పాఠశాలలను బలోపేతం చేస్తూ 202526 విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదు పెంచుటకు కృషి చేయాలని డిఈఓ గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు కాటం మల్లారెడ్డి, అర్షం రాజు, గుల్లపెల్లి సాంబయ్య, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ మరియు డి ఆర్ పి లు పాల్గొనడం జరిగింది.

ములుగు వార్త

## నేడు జరిగే ఇంటర్వ్యూ వాయిదా

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలోని రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తుదారులకు నేటి నుంచి 16వ తేదీ వరకు నిర్వహించబడే ఇంటర్వ్యూలు అనివార్య కారణాల వలన వాయిదా పడినట్లు ఎంపిడిఓ ఎం రాజు తెలిపారు. తిరిగి ఇంటర్వ్యూలు నిర్వహించే తేదీలను త్వరలో ప్రకటించి ఆయా తేదీలలో ఇంటర్వ్యూ నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేస్తామని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తుదారులు ఎలాంటి అపోహలను నమ్మకూడదని ఆయన అన్నారు.

## విద్యార్థులు పట్టుదల తో చదువు కొని ఉన్నత శిఖరాలు అందుకోవాలి

**మండల విద్యాశాఖ అధికారి వజ్జ తిరుపతి**

**సిపిఎం ఏజెన్సీ కమిటీ ఆధ్వర్యంలో టెన్త్ మరియు ఇంటర్ విద్యార్థులకు ఆత్మీయ సన్మానం**

*ములుగు, మే 11, ప్రభాతవార్త :*



చదువు కుంటేనే సమాజం లో మంచి గుర్తింపు వస్తుందని ములుగు మండల విద్యా అధికారి వజ్జ తిరుపతి అన్నారు. మండలం లోని రాయిని గూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఏజెన్సీ లోని అంకన్నగూడెం, జగ్గన్నగూడెం, సర్వాపూర్, పెగడపల్లి, కొత్తూరు, యాపలగడ్డ, పంచో తుక్కు ల పల్లి గ్రామాల్లోని టెన్త్ మరియు ఇంటర్ మెరిట్ విద్యార్థుల ను సిపిఎం ఏజెన్సీ కమిటీ కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి వజ్జ తిరుపతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతు ఎవరు దోసుకొని ఆస్తి ఒక చదువు మాత్రమే అని అన్నారు. చదువు కు పేదరికం అడ్డు కాదని పట్టుదల తో వదివి ఉన్నత స్థాయిలో ఉండాలని ఆయన అన్నారు. అనంతరం20 మంది మెరిట్ విద్యార్థుల ను మండల విద్యాశాఖ అధికారి ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో విద్య వంతుల వేదిక నాయకులు వజ్జ రాజు సిపిఎం నాయకులు కొర్ర రాజు. తవిటి నారాయణకల్లీ నవీన్. ప్రజా సంఘాల నాయకులు గుండె మీది వెంకటేశ్వర్లు, గొంది సాంబయ్య. వివో సంఘం అధ్యక్షురాలు వంక ఐశ్వర్య. తవిటి లక్ష్మి మ.ఉపసర్పంచ్ తవిటి విజయ.పావని.శ్రీలత తో పాటు 40 మంది పాల్గొన్నారు.

## వడదెబ్బకు వ్యక్తి మృతి

*మంగపేట మే11, ప్రభాతవార్త.*

మంగపేట మండలంలోని వాగు ఒడ్డుగూడెంకు చెందిన బుడుగుల పిచ్చయ్య ఎండ తీవ్రతను తట్టుకో లేక వడ దెబ్బకు గురై తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో పెరుగుతున్న ఎండల తీవ్రత కు వడదెబ్బకు గురైన బుడుగుల పిచ్చయ్య ను భద్రాచలం లోని సామాజిక వైద్యశాలకు తరలించి వైద్యం చేసిన ఉపయోగం లేకుండా పోయింది. బుడుగుల పిచ్చయ్య మృతి చెందటం జరిగింది. ఈ విషయం మంగపేట మండలం తహసిల్దార్ కు, స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి కి తెలియజేసినట్లు స్థానికులు తెలిపారు.

# నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి

## -ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి



*సంగెం, మే 11, ప్రభాతవార్త*

నిరుపేదలకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తుందని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి పంపిణిలో భాగంగా ఆదివారం రోజున సంగెం, గీసుగొండ కార్పొరేషన్ పరిధిలోని 15, 16, 17వ డివిజన్‌లకు చెందిన వివిధ అనారోగ్యాలతో చికిత్స పొందిన అర్హులైన లబ్ధిదారులకు గీసుగొండ పరిధిలోని కోనాయమాకుల రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. పలు జబ్బులతో విముక్తి పొందిన లబ్ధిదారులతో వారి వారి ఆరోగ్య సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నాటి దేశ స్వాతంత్ర ఉద్యమ పోరాటం నుంచి ఉద్యమించిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటి వరకు దేశంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా వారి అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇది కుటుంబ పాలన కాదని ఒక ప్రజాస్వామ్య ప్రభుత్వంగా పనిచేస్తుందని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సగటు 17 నెలల కాలంలోనే ప్రజా సంక్షేమ ఫలాలను అందిస్తుందని ఇచ్చిన హామీల్లో భాగంగా క్రమేపి అమలు చేస్తూ వస్తుందని ఇచ్చిన హామీలను త్వరలోనే పూర్తిగా అమలు చేస్తుందని ఆయన తెలిపారు. ఇది మింగుడు పడని ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి చేయడం లేదని గత రాష్ట్రాన్ని పాలించిన కుటుంబ పార్టీ(బిఆర్ఎస్) అప్పుల ఊబిలోకి దింపి రాష్ట్రాన్ని దివాలా తేయించిన కేసిఆర్ కుటుంబ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వానికి పనికట్టుకొని విమర్శలు చేయడం దివాలకోరుతనమని ఆయన ఘాటుగా విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం పార్టీలకు అతీతంగా ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తుందని నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని 447మంది లబ్ధిదారులకు రూ.1,56,95,500 విలువ గల చెక్కులను అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ పేదరికంతో బాదపడుతూ అనారోగ్యాల భారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించడం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తుందని ఆయన అన్నారు. ప్రాణాపాయస్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సహాయం అందిస్తుందని సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేద కుటుంబ ప్రాణాలను నిలబెడుతున్నాయని రాష్ట్రంలో వైద్య, విద్యకు సీఎం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతు బీమా ద్వారా 7కోట్ల పదిలక్షలు, ఎల్‌వోసి ద్వారా కోటి 72లక్షలు సీఎంఆర్ఎఫ్ ద్వారా 5కోట్ల 66లక్షలు కళ్యాణలక్ష్మి ద్వారా 17కోట్ల 21లక్షలు, 11 కోట్ల 60లక్షలు వడ్డీలేని రుణాలు, ఎక్స్ఛేంజ్ బ్యాంక్ లింకేజి రుణాలు 200 ఐదు కోట్ల 75లక్షలు, స్త్రీనిధి ద్వారా 15 కోట్ల 28లక్షలు రైతు రుణమాఫీ 198 కోట్ల 76లక్షలు తదితర సంక్షేమ పథకాలు నియోజకవర్గ వ్యాప్తంగా అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని గత ప్రభుత్వంలో లబ్ధిదారులు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరి చేశామని అనారోగ్య కారణాలతో ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరుపున బాధ్యతాయుతంగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి రాష్ట్రాన్ని దివలా తీయించడమే కాక నిరుపేదలకు అందించాల్సిన సీఎంఆర్ఎఫ్‌లో అవినీతికి పాల్పడిన దొంగలు ఉన్నారని ఆయన మరోసారి ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా సిఎంఆర్ఎఫ్ చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో పార్టీలకు అతీతంగా ఇవ్వడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల తహసీల్దార్ కే.రాజ్‌కుమార్, గీసుగొండ మండల తహసీల్దార్ రియాజోద్దిన్, సంగెం మండల ఎంపిడివో కే.రవికుమార్, సంగెం మండల కాంగ్రెస్ మండల అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి, గీసుగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొండేటి కొమురారెడ్డి, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధులు జనగాం రమేష్, చాడ కొమురారెడ్డి, ఎనుమాముల డైరెక్టర్ అచ్చ నాగరాజు, ఆకుల రుద్రప్రసాద్, సంగెం మండల నాయకులు అప్పాల కవిత, సంధ్యారాణి, బానోతు ఈర్యనాయక్, గుండా జనార్ధన్, గీసుగొండ మండల మాజీ ఎంపిపి సౌజన్య, ఆయా గ్రామాల ఎంపిటిసిలు, మాజీ జడ్పిటిసిలు, ఆయా గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మల్లూరు జాతర

## పెద్ద ఎత్తున హాజరవుతున్న భక్తులు

## పంచముఖ ఆంజనేయస్వామికి అభిషేకం


## సాయంత్రం ఎదుర్కోలు, గరుడ వాహన సేవ

## హాజరైన ధనసరి యువ నాయకుడు సూర్య

*మంగపేట మే11, ప్రభాతవార్త*

మంగపేట మండలంలోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనృసింహా స్వామి బ్రహ్మోత్సవాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 8వ తేది నుండి 17వ తేది వరకు నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల్లో బాగంగా ఆదివారం ఉదయం గుట్టపై ఉన్న పంచముఖ ఆంజనేయస్వామికి అభిషేకం నిర్వహించారు. సాయంత్రం ఎదుర్కోలు, గరుడ వాహనసేవ





నిర్వహించారు. మల్లూరు గుట్టపై ఉదయం పూజా కార్యక్రమాల్లో బాగంగా చతుస్టానార్చన, సం క్షీప్త రామాయవహనం, అదే విధంగా పంచముఖ ఆంజనేయ స్వామికి పంచామృత అభిషేకం నిర్వహించారు. అదే విధంగా మల్లూరు గుట్టపై ఎదుర్కోలు నిర్వహించారు. సాయంత్రం గరుడవాహన సేవ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా మంత్రి సీతక్క కుమారుడు ధనసరి సూర్య హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



**నేడు స్వామి వారి కళ్యాణం. ఏర్పాట్లు పూర్తి.**

మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనృసింహా స్వామి బ్రహ్మోత్సవాలను ఈనెల 8వ తేది నుండి 17వ తేది వరకు నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల్లో బాగంగా నేడు సోమవారం స్వామి వారికి అమ్మవార్లకు కళ్యాణం కార్యక్రమాన్ని పూజారులు నిర్వహించనున్నారు. కళా ్యణానికి భక్తులు వెలాధిగా తలివస్తారని అంచనా వేసిన అధికారులు, ఆలయ కమిటీ వారు భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా మంగపేట ఎస్ఐ టీవీఆర్ సూరి, పోలీసులు బారీగా బందోబస్తు నిర్వహిస్తు న్నారు. ఈకార్యక్రమాలను ఆలయ ఇఓ శ్రావణపు సత్య నారాయణ పర్యవేక్షిస్తు న్నారు. అదే విధంగా నూతన కమిటీ వారు ఆలయ ఏర్పాట్లను పర్యవేక్షి స్తున్నారు. ఈకార్యక్రమాలను భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానం అర్చకులు, మురళీ కృష్ణమాచార్యులు బృంధం స్థానిక ఆలయ పూజారులు పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

# విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదవాలి

## పదిలో సత్తా చాటిన హింగే లక్కీని ఘనంగా సన్మానించి నాగుర్ల వెంకన్న

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల ములోని సూరారం గ్రామానికి చెందిన ఆరె కుల సంక్షేమ సంఘం జిల్లా రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ కుమార్తె హింగే లక్కీ తెలంగాణ మాడల్ పాఠశాల లో చదివి ఇటీవల జరిగిన ఎస్ఎస్సి పరీక్ష ఫలితాలలో 600 మార్కులకు గాను 543 మార్కులు సాధ్నిచి నందుకు ఆదివారం రోజున రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు వారి నివాసంలో లక్కీ కి శాలువాతో ఘనంగా సన్మానించారు. వారితో పాటు పాఠశాల యాజమాన్యం కుటుంబ సభ్యులు ప్రతిభ ను చూసి ఘనంగా సన్మనించారు ఈ కార్యక్రమంలో ఆరె కుల సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్, ఆరెకుల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మోటె చిరంజీవి, నాయకులు రామారావు, జూపాక భాస్కర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్ కాల్పుల్లో మృతి చెందిన ఆర్మీ జవాన్ కు ఘన నివాళి అర్పించిన దామెర యూత్

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*



మండలంలోని దామెర గ్రామంలో ఇటీవల జరిగిన పాకిస్తాన్ కాల్పుల్లో సత్యసాయి జిల్లా కు చెందిన జ వాన్ మురళీనాయక్ మృతి చెందడం బాధాకరం అని వారి ఆత్మకు శాంతించాలని. ధామే ర గ్రామానికి చెందిన సంఘా రమేష్ ఆధ్వర్యంలో దామెర యూత్ తో కలిసి కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించామని ఈ సందర్భంగా అన్నారు. యూత్ సభ్యులు కుక్కల రాజు సందీప్ పవన్ అల్తాఫ్ తిరుపతి తేజా గంపశ్రీనివాస్ సాతురి కుమార్ శ్రీనివాస్ జంపాల రవి మొదలగు వారు పాల్గొన్నారు.

# కర్ణవేదన మహోత్సవంలో పాల్గొన్న నాయిని శ్రీనివాస్

*కాటారం, మే 11, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రమైన గారెపల్లి గ్రామానికి చెందిన తోట రాజేష్ కూతురు కర్ణవేదన మహోత్సవంలో కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ ఆదివారం పాల్గొని ఆశీర్వదింపజేశారు. స్థానిక నాయకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అటవీ మాంసం పట్టివేత

## -ముగ్గురిపై కేసు నమోదు

*మహముత్తారం, మే 11, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం మండలంలో అటవీ మాంసంను పట్టుకున్నట్లు మహముత్తారం పిఎస్ఐ మహేష్ ఆదివారం తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు..మండలంలోని యామన్‌పల్లి-నిమ్మగూడెం అటవీ సమీపంలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా మాటువేసి అటవీ మాంసంను పట్టుకొని స్వాధీనపర్చుకున్నట్లు వెల్లడించారు. యత్నారం-నిమ్మగూడెం అటవీ సమీపాలల్లో విద్యుత్ వైర్లు తగిలించి వేటగాళ్లు వన్యప్రాణులను మట్టుపెడుతున్నారని వివరించారు. ఈమేరకు నిమ్మగూడెం గ్రామానికి చెందిన గావిడి సాయిరాం, గావిడి ఉదయ్ కిరణ్, దుర్గం రాజశేఖర్‌లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. తనిఖీల్లో వారితో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## జనగామ వార్త

# పూడికతీత.. చెట్లతొలగింపు త్వరితగతిన చేపట్టాలి

- జూన్ 30నాటికి పనులు పూర్తికావాలి
- జూలైలో రైతులకు నీరు అందించాలి
- క్షేత్రస్థాయిలో పనులుపర్యవేక్షణ
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

*రఘునాథపల్లి, మే 11 ప్రభాతవార్త :*

అధికారులు, కాంట్రాక్టర్ సమన్వయంతో పనిచేసి అనుకున్న సమయంలో పనులు పూర్తి చేయాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశించారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోనీ ప్రతీ ఎకరానికి రెండుపంటలకు గోదావరి జలాలు అందించే బాధ్యత నాదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ఆదివారం రఘునాథపల్లి మండలం లోని శ్రీమన్నారాయణపురం, కంచనపల్లి గ్రామాల వద్ద ఘనపూర్ నుండి నవాబ్ పేట ప్రధాన కాలువ పూడికతీత, చెట్ల తొలగింపు, లేవలింగ్ పనులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి నీటి పారుదలశాఖ అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్లు, స్థానిక నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కంచనపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశానికి లోనెరవీందర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా కడియం శ్రీహరి హాజరై మాట్లాడుతూ ఘనపూర్ నుండి నవాబ్‌పేట ప్రధాన కాలువ మారమ్మత్తు పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రధాన కాలువతో పాటు 10డిస్ట్రిబ్యూటరీస్‌లు, సబ్ కెనాల్స్ లలో పూడికతీత, చెట్లతొలగింపు, లేవలింగ్ పనులు



ముమ్మరంగా జరుతున్నాయని అన్నారు. శ్రీమన్నారాయణపురం వద్ద ఇసుక మేటల తొలిగింపు, చెట్ల తొలగింపు, కంచనపల్లివద్ద కెనాల్‌పై బ్రిడ్జ్‌నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ వర్షాకాలం, యాసంగి వరకు ఈ కాలువ ద్వారా రెండు పంటలకు సాగునీరు అందిస్తానని వచ్చే యాసంగి వరకు మొత్తం కెనాల్ సిసి లైనింగ్ పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఒకసారి సిసి లైనింగ్ పూర్తి అయితే రానున్న 50ఏళ్ల వరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మన పంట పొలాలకు సాగు నీరు అందుతుందని తెలిపారు. కంచనపల్లి గ్రామంలో ఇప్పటికే సుమారు 85లక్షల అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. కంచనపల్లి గ్రామానికి 60ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, రెండవ విడతలో మరో 40ఇల్లు మంజూరు ఇస్తానని తెలిపారు. కంచనపల్లి నుండి బాంజీపేట వరకు త్వరలోనే బీటి రోడ్డు మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. దేనబండ నుండి కమలాపురం వరకు అదనపు విద్యుత్ పోల్స్ ఏర్పాటుకు ఎంపీ నిధుల నుండి మంజూరు ఇప్పిస్తానని అన్నారు. అన్నిపనులు ఒకేసారి చేయడం అంటే కష్టమని రానున్న 3ఏళ్లలో కంచనపల్లి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని వెల్లడించారు. నియోజకవర్గంలో గతంలో చేతకాని దద్దమ్మలు ఉండేవారని విమర్శించారు. 10ఏళ్ల బిఆరఎస్ పాలనలో ఒక్కరికీ ఒక ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. కానీ ఇందిరమ్మ రాజ్యంలో నియోజకవర్గానికి 3వేల 500ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయాని అన్నారు. కొంత మంది కావాలని రాజకీయం చేస్తున్నారని, అయినా చెత్త మాటలు మాట్లాడే వారి మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. బిఆరఎస్ అధికారం కోల్పోయిన అక్కసుతో కాంగ్రెస్ ప్రభుత్వం పైన విష ప్రచారం చేస్తోందని ఆరోపించారు. తెలంగాణలో బాగుపడ్డది ఒక్క కల్వకుంట్ల కుటుంబం మాత్రమేనని అన్నారు. ఒక్క వారికే వేల కోట్ల ఆస్తులు, వందల ఎకరాల భూములు, లగ్జరీ ప్యాలెస్ లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు ఎస్ఈ సుధీర్, ఈఈ వినయ్ బాబు, డీఈ రామకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చంద్రరెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ, కంచన్పల్లి సొసైటీ చెర్మేన్ ఐయిత జయరాములు, మండలం పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి, మాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్, కాంగ్రెస్ నాయకులు మేకల నరేందర్, కావటి భాస్కర్, కొలిపాక మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జునస్వామి కళ్యాణానికి హాజరైన బీసీ కమిషన్ మెంబర్

*జనగామ రూరల్, మే 11 ప్రభాతవార్త :*



శ్రీ మల్లికార్జునస్వామి కళ్యాణ మహోత్సవానికి బీసీ కమిషన్ మెంబర్ బాలలక్ష్మీ హాజరయ్యారు. ఆదివారం జనగామ మండలం పెంబర్తి గ్రామంలో గ్రామ కాంగ్రెస్‌పార్టీ యూత్ వైస్ ప్రెసిడెంట్ బస్వరాజ్ మల్లేశ నివాసంలో ఏర్పాటు చేసిన శ్రీ మల్లికార్జునస్వామి కళ్యాణ మహోత్సవానికి బీసీ కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మీ హాజరయ్యారు. ఈసందర్భంగా ప్రత్యేకపూజలు చేశారు. కాంగ్రెస్‌పార్టీ జనగామ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు లొక్కుంట్ల ప్రవీణ్, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు ఉడుత రవియాదవ్, కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బంద్రు సిద్దులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జనగామ మాజీ మున్సిపల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రమల్లసుధాకర్‌ను రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ బాలలక్ష్మీ వారి నివాసంలో కలిసి క్షేమ సమాచారం తెలుకున్నారు.

## అపూర్వం పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*నర్మెట, మే 11 ప్రభాతవార్త :*



నర్మెట మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్సి 2006-07 సంవత్సరానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు స్థానిక వినాయక గార్డెన్లో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యా అనంతరం వివిధ ప్రాంతాల్లో స్థిరపడి రెండు దశాబ్దాలకు తిరిగి కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆనాడు తమకు విద్యనేర్పిన గురువులను ఘనంగా సన్మానంచేసి వారినుంచి ఆశీర్వాదాలు అందుకున్నారు. అరుణ్ కుమార్, రవి కిరణ్, కరుణాకర్‌రెడ్డి, ప్రకాష్, సూర్య, సురేష్, పవన్, రమ్యకృష్ణ, సుధారాణి, శ్రీలక్ష్మీ, నవత, మమత, అన్వర్, సుల్తానాబాద్‌రెడ్డి, అజిత్‌పాషా, శ్రీరాములు, చంద్రసేనారెడ్డి, రవిశంకర్ పాల్గొన్నారు.

## తాటిచెట్టుపైనుండి పడి గౌడన్న మృతి

*నెల్లికుదురు,మే 11, ప్రభాతవార్త*



తాటిచెట్టుపైనుండి పడి గౌడన్న అక్కడిక్కడే మృతిచెందిన విషాద సంఘటన మండలంలోని ఆలేరు గ్రామంలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే....మండలంలోని ఆలేరు గ్రామానికి చెందిన చీకటి ప్రభాకర్‌గౌడ్ (49) రోజువారి మాదిరిగానే ఆదివారం సాయిత్రం కల్లు తీయడానికి తాటిచెట్టు ఎక్కి కల్లుగీస్తున్న సమయంలో ప్రమాధవశాత్తు మృతుడు ప్రభాకర్ నడుంచుట్టు ఉన్న మోకు ఉడిపోవడంతో అదవుతప్పి కిందపడటంతో అక్కడిక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.కాగ మృతునికి బార్య,ఇద్దరు కుమార్తెలు,ఓ కుమారుడు ఉన్నారు.కుటుంబాన్ని ప్రభుత్వం అదుకోవాలని గౌడ సంఘాలతోపాటు పలువురు నాయకులు కోరుతున్నారు.

## నిమిషం ఆలస్యమైనా నోఎంట్రీ

- రెండు గంటల ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి
- జిల్లాలో ll పరీక్షా కేంద్రాలు ఏర్పాటు
- జిల్లా కో ఆర్డినేటర్, ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 11 - ప్రభాతవార్త:*

పాలీసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహణలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కో ఆర్డినేటర్, ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 11 పరీక్షా కేంద్రాల్లో 3352 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు చెప్పారు. కొత్తగూడెంలో ఆరు, భద్రాచలంలో2, మణుగూరు 3 కలిపి మొత్తం 11 కేంద్రాలు ఏర్పాటు చేశామని, మొత్తం 11 కేంద్రాల్లో పరీక్షలు జరగనున్నాయని చెప్పారు. ఉదయం 11 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతించేది లేదని, విద్యార్థులు పరీక్ష సమయం కంటే రెండు గంటలు ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని, మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష ఉంటుందని చెప్పారు. పరీక్షకు హాజరయ్యే వారు హెచ్‌బీ పెన్సిల్, ఎరేసర్, షార్ప్‌నర్, పెన్ను, పరీక్ష హాల్ టిక్కెట్ తప్పనిసరిగా తీసుకొని రావాలని సూచించారు. ఏ విదమైన ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించమన్నారు. కొత్తగూడెంలోని సింగరేణి ఉమెన్స్ కాలేజీలో 500 మంది, రామచంద్ర డిగ్రీ కాలేజీలో 240 మంది, ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 345 మంది, అబ్దుల్‌కలాం ఇంజనీరింగ్ కాలేజీలో 263 మంది, ప్రియదర్శిని డిగ్రీ కాలేజీలో 240 మంది, పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 400 మంది, భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ అటానమస్ బ్లాక్‌లో 360 మంది, సైన్స్ బ్లాక్‌లో 259 మంది, మణుగూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 200 మంది, ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 24 మంది, ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 198 మంది పరీక్షకు హాజరుకానున్నారని చెప్పారు. వేసవి ఎండల దృష్ట్యా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్ష రాయాలని అన్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు

*పాల్వంచ టౌన్, మే 11 - ప్రభాతవార్త:*

కనకదుర్గ దేవస్థానం ఆదివారం సందర్భంగా పెద్దమ్మతల్లిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు విచ్చేశారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచే పరిసర గ్రామాల నుంచి కాక జిల్లా నలుమూలల నుంచి, ఇతర జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అన్నప్రాశనలు, వాహన పూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరెలు, కనుములు తదితర మొక్కలను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు అందజేశారు. దేవస్థాన ఈవో రజినికుమారి ఆదేశాల మేరకు తగిన ఏర్పాట్లు చేశారు.

**- భక్తులకు మజ్జిగ వితరణ :** కనకదుర్గ దేవస్థానంలో దాతలు సామినేని రమేష్, లక్ష్మీకుమారి దంపతులు, అత్తులూరి రాంబాబు, ధనలక్ష్మీ దంపతులు, మరకల నర్సింహారెడ్డి రాధ దంపతులు, తిరుమలాచారి ,లక్ష్మీ దంపతులు, వేణు, రేఖ దంపతుల సహకారంతో మజ్జిగ పంపిణీ చేశారు. భక్తులకు అవసరమైన ఏర్పాట్లను పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, శనిగరపు శ్రీనివాసరావు, దుగ్గిరాల సుధాకర్‌లు పర్యవేక్షించారు. ఈ నెల 12వ తేదీ సోమవారం దేవాలయంలో ఛండీహోమం నిర్వహిస్తున్నట్లు ఈవో తెలిపారు. హోమంలో పాల్గొనే వారు రూ.2516 చెల్లించి టిక్కెట్ పొందాలని చెప్పారు. పూర్తి వివరాలకు 6303408458 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.



# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

*నర్సంపేట, మే 11, (ప్రభాతవార్త)*

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్ష ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిసి నివేదికను అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ 1969 తొలి దశ అప్పుడు ఏం జరిగిందో తెలియదని 2001 మలిదశ ఉద్యమము ప్రారంభ క్రమంలో యూనివర్సిటీలో ఉన్నత విద్య కోసం అభ్యసిస్తున్న సమయంలో నాటి తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి విభాగం నుండి యూనివర్సిటీలలో విద్యార్థులను, ప్రొఫెసర్లను, అధ్యాపకులను వివిధ సంఘాల ప్రజలను సమీకరించి ప్రజలను చైతన్యం చేసి తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు జిల్లాల వారిగా మండలాల వారిగా గ్రామాల వారిగా ప్రజలతో మమేకమై ప్రజలను చైతన్యం చేసి 1969లో తెలంగాణ రాలేదని 2001లో మలిదశ ఉద్యమం తీవ్రతరం చేస్తేనే తెలంగాణ వస్తదని ప్రజలను చైతన్య పరుస్తూ ఊరువాడ తిరిగి ప్రజలతో మమేకమై



తెలంగాణ రాష్ట్రం కోసం ఉన్నత విద్యను ఉద్యోగులను త్యాగం చేసిన తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు పాటుపడ్డామని ఇదే క్రమంలో తెలంగాణ రాష్ట్రం మొత్తం ఉద్యమం ఉధృతమై రాష్ట్రం వచ్చిందని దీంతో తెలంగాణ ఉద్యమకారులు ఉన్నత విద్యను అభ్యాసించినటువంటి విద్యావంతుల సామాన్యుల జీవన విధానములు మార్పు వస్తుందని భావించామని అయితే గత 12 సంవత్సరాల పరిపాలించిన ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించిందని తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణ సాధన కొరకు పనిచేసిన ఉద్యమకారులకు గుర్తింపు అర్హులైన వారందరికీ ఉద్యోగాలు ఇస్తామని ఉద్యమకారులకు 250 గజాల స్థలంతో పాటు ఇల్లు నిర్మాణం చేపట్టిస్తామని హామీ ఇచ్చారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు కావస్తున్న తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారుల ఊసే లేదని ఇకనైనా కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉద్యమకారుల ఊసే లేదని ఇకైనా కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ పంజాల వెంకటగౌడ్, ఉపాధ్యక్షులు భూపతి లక్ష్మీనారాయణ, తౌటు రమేష్, ఉద్యమకారుల ఐక్యవేదిక లీగల్ సెల్ నీలం శ్రీధర్‌రావు, జిల్లా బాధ్యులు సంగెం మహేందర్, నర్సంపేట డివిజన్ బాధ్యులు ఏరుకొండ సదానందం, నర్సంపేట మండల బాధ్యులు, కొర్రె గవర్‌సింగ్, చెన్నారావుపేట బాధ్యులు జాను, రవి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వాగ్దానాలను నెరవేర్చడంలో పాలకులు విఫలం

*దుగ్గొండి, మే 11, (ప్రభాతవార్త)*

ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పుచ్చకాయల కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావిలో ఆదివారం ఈ నెల 20న జరుగు దేశవ్యాప్త సమ్మెను గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ వ్యాపారస్తుల ప్రయోజనాలను కాపాడుతూ పేద ప్రజలను దగా చేస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధిహామీ పథకం నిధులు తగ్గిస్తూ పనిదినాలను తగ్గిస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంత రైతులకు ఉపాధి కల్పించే బాధ్యతను చెరువు పూడిక



పనులు చేయకుండా నియంత్రణ విధించాలన్నారు. ఉపాధి హామీ పథకంకు నిధులను సరైన సమయంలో విడుదల చేయడం లేదన్నారు. పనిచేసిన కూలీలకు ప్రతి 15 రోజులకు ఒకసారి చెల్లించాల్సిన కూలి డబ్బులు రెండు మూడు రోజులు అయినా రావడం లేదన్నారు. దేశంలో వ్యవసాయం తీవ్రమైన సంక్షోభంలో ఉందని సంక్షోభం నుంచి వ్యవసాయాన్ని గట్టెక్కించడం కోసం డా.స్వామినాథన్ కమీషన్ చేసిన సిఫార్సులను అమలు చేయకుండా వ్యవసాయాన్ని కార్పోరేట్ వ్యాపారస్తులు స్వాధీనం చేసుకునే విధంగా చేస్తున్నారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు పుచ్చకాయల నర్సింహారెడ్డి, రైతు సంఘం నాయకులు పల్లె నర్సింహారెడ్డి, అక్కపెల్లి సుధాకర్, పాల్గొన్నారు.

# అన్నదాతల పొట్టకొడుతున్న కాంగ్రెస్ నాయకులు

*ఖానాపురం, మే 11, (ప్రభాతవార్త)*

వరి ధాన్యం కొనుగోలు సెంటర్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు జోలపట్టి రైతుల పొట్టకొడుతున్నారని మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, ఏఎంసి మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గతంలో గత ప్రభుత్వ హయాంలో మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి, అర్హత గల సొసైటీల ద్వారా, ఎఫ్‌పివో వరపతి సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను కేటాయించడం జరిగిందని కానీ నేడు అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు వారంలో సంఘం పేరు పెట్టి స్థానిక ఎమ్మెల్యే దొంతి సిఫారసు లెటర్‌తో జిల్లా స్థాయి అధికారులపై ఒత్తిడి తెచ్చి కొనుగోలు సెంటర్ల పేరుతో మిల్లర్లతో కుమ్మక్కై రైతులను తరుగు పేరుతో మోసం చేస్తున్నారని అందుకు నిదర్శనం నిన్న జరిగిన ఐదుగురు బాలుతండా రైతుల వరి ధాన్యంను సెంటర్ ఇంచార్జిలు నలుగు కిలోలు అదనంగా తూకం వేసినట్టుగా బలవంతం పెట్టి సంఘం లెటర్ హెడ్‌పై 44 కిలోలకు బలవంతంగా రైతుల ద్వారా సంతకాలు పెట్టించుకున్నారని, ఈ విషయంపై తండాలోని



స్థానిక రైతులు న్యాయం జరగాలని మమ్మల్ని సంప్రదించడం కాంగ్రెస్ నాయకుల మోసాలకు నిదర్శనమని అన్నారు. ఈ విషయంపై విచారణకు అధికారులు రావడం జరిగిందని, సహకార సంఘాలు, ఎఫ్‌పివోలలో ఉన్నటువంటి కార్యవర్గాన్ని బెదిరించి సంఘాన్ని కాంగ్రెస్ పార్టీ వర్గాన్ని కార్యవర్గంగా పెట్టుకొని కొనుగోలు సెంటర్ సాంక్షన్ చేసుకొని రైతులను తరుగు పేరా దోపిడి చేస్తున్నారని, వ్యాపారం చేసే బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడికి కొనుగోలు సెంటర్ మండల పార్టీ అధ్యక్షుడికి కొనుగోలు సెంటర్, యూత్ నాయకుడికి కొనుగోలు సెంటర్ గ్రామ పార్టీ అధ్యక్షులకు కొనుగోలు సెంటర్ మంజూరు చేసి రైతుల కడుపుకొట్టి కార్యకర్తలకు జేబు నింపుతున్న స్థానిక ఎమ్మెల్యే అర్హత గల సహకార సంఘాలకు మ్యాక్స్‌కి ఎఫ్‌పివో సాంక్షన్ చేయకుండా అధికార పార్టీ నాయకులకు కట్టబెట్టి దోచుకొని గ్రామాలపై వదిలేయడం ఎమ్మెల్యేకు రైతుల గోస తగులుతుందన్నారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని త్వరగా కొనుగోళ్లను వేగవంతం చేసేటువంటి స్థానిక అధికారులు రైతులకు సహకరించాలన్నారు. ఇట్టి కొనుగోలు సెంటర్లపై జిల్లా యంత్రాంగం స్పందించి అర్హత లేని సంఘాలను వెంటనే రద్దు చేస్తూ అర్హత గల సంఘాలకు కొనుగోలు కేంద్రాలను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె మౌలానా, పరుచూపి నరేంద్రమోడి, నాగార్జునరెడ్డి, ఆబోతు అశోక్, బూస అవోక్, బంధారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## నూతన వధూవరులకు ఎమ్మెల్యే ఆశీర్వాదం

*నర్సంపేట, మే 11, (ప్రభాతవార్త)*



పట్టణంలోని ఎంఏఆర్ ఫంక్షన్ హాల్లో మహేశ్వరం గ్రామానికి చెందిన లింగాల పద్మ-కుమారస్వామి దంపతుల కూతురు అఖిల-శ్రీశైలం వివాహ మహోత్సవానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మనస్థాపం చెంది యువకుడు మృతి

*నెక్కొండ, మే 11, (ప్రభాతవార్త)*



మనస్థాపం చెందిన ఓ యువకుడు మృతిచెందిన సంఘటన మండలంలోని గొల్లపల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బట్టు అజయ్(21) అనే యువకుడు తల్లి చిన్నతనంలోనే మృతిచెందగా తాతయ్య నానమ్మల వద్ద పెరిగాడు ఈక్రమంలో నానమ్మ తాతయ్య తనను చిన్న చిన్న విషయాలకే మందలిస్తున్నారని జీవితంపై విరక్తి చెందిన క్షణికావేశంలో ఇంట్లో చీరెతో ఉరివేసుకొని మృతిచెందినట్లు మృతుని అక్క శిరిష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ.మహేందర్ తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

*నెక్కొండ, మే 11, (ప్రభాతవార్త)*



మండలంలోని సాయిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన బానోతు వసంత-బిచ్యానాయక్ దంపతుల కుమారుడు రవికుమార్-మౌనికల రిసెప్షన్ వేడుకల్లో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, నెక్కొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోకల శ్రీనివాస్, నెక్కొండ రామాలయం గుడి చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రుద్ర ఫ్యామిలి రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

*నర్సంపేట, మే 11, (ప్రభాతవార్త)*



పట్టణంలోని వరంగల్ రోడ్డు హెచ్‌పి పెట్రోల్ బంకు పక్కన రుద్ర ఫ్యామిలీ రెస్టారెంట్‌ను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు నాణ్యతతో కూడిన రుచికరమైన ఆహారాన్ని అందించి ప్రజల మన్ననలను పొంది ఆర్థిక పురోగతి సాధించాలన్నారు. పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభం

కోల్ బెల్ట్, మే 11, ప్రభాతవార్త

భూపాలపల్లి లో ఆదివారం సింగరేణి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ని భూపాలపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి సింగరేణి సిఎండి బలరాం నాయక్ ప్రారంభించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఈ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా ఎంతో మంది నిరుద్యోగ యువతి యువకులు ఉపాధి పొందడానికి అవకాశం ఉందని ఆయన తెలియజేశారు. ప్రతీ ఒక్కరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సింగరేణి సిఎండి



బలరాం నాయక్ మాట్లాడుతూ ఈ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా శిక్షణ పొంది స్వయం ఉపాధి పొందే విధంగా తయారు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఎల్ వి సూర్య నారాయణ (ఆపరేషన్), కె. వెంకటేశ్వర్లు (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ !! పా), భూపాలపల్లి జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి, గుర్తింపు సంఘం జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్, బ్రాంచి కార్యదర్శి 11 రమేష్ ,ప్రాతినిధ్య సంఘం జనరల్ సెక్రెటరీ పి.రాజేందర్, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు మద్దినేని శేషారత్నం, అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ పెద్ది నరసింహులు, జీఎం హెచ్ ఆర్ డి .రఘుపతి, ఎస్ ఓ టు జి ఎం కవింద్ర, ఏటీఎం జ్యోతి, ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారని ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి తెలియజేశారు.

# హైదరాబాద్‌లో ఐఎన్టీయూసీ కోర్ కమిటీ సమావేశం

రుద్రంపూర్, మే 11 - ప్రభాతవార్త:

సింగరేణి కోల్ మేన్స్ లేబర్ యూనియన్ ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్, తెలంగాణ రాష్ట్రకనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ అధ్యక్షతన హైదరాబాదులోని నారాయణగూడ ఐ ఎన్ టి యూ సి ఆఫీసులో రెండు రోజులు కోర్ కమిటీ సమావేశాలు జరిగాయి. ఈ సమావేశంలో సింగరేణి గని కార్మికులు ఎదుర్కొంటున్న పలు పెండింగ్ సమస్యలపై చర్చ జరిగింది. ప్రధానంగా సొంత ఇంటి పథకము అమలు కోసం, పెర్క్స్ పై ఉన్న ఆదాయపన్ను మాఫీ గురించి., కార్పొరేట్ మెడికల్ బోర్డు మార్పు, మెడికల్ అటెండెన్స్ నిబంధనలో సవర, డిస్మిస్ అయిన కార్మికుల సమస్యల పరిష్కారం, హైదరాబాదులో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం, సింగరేణి




కంపెనీలోనే ఐటి కంపెనీ స్థాపన, అనుబంధ పరిశ్రమల ఏర్పాటు, 3.700 కంటే ఎక్కువ ఉద్యోగ సంబంధిత కేసుల పరిష్కారానికి ఒకే విడతలో లోక్ అదాలత్ నిర్వహించాలన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్‌కు మెమొరండం ఇవ్వడం జరిగింది. ఈ సమస్యలపై వారు సానుకూలంగా స్పందించారు. మరుసటి రోజు తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ మరియు రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్‌రెడ్డిని, జన ప్రసాద్ బృందము, కోర్ కమిటీ సభ్యులు కలవడం జరిగింది. కార్మికుల సొంతింటి పథకం పై వారికి వివరించగా వారు సానుకూలంగా స్పందించారు. సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు. జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్, వైస్ ప్రెసిడెంట్స్ రజాక్, పితాంబరావు. బ్రాంచ్ సెక్రెటరీ లలిత లక్ష్మీ, సెక్రెటరీలు పరమేష్ యాదవ్, చిలుక రాజయ్య, దేవిడ్ రాజ్, సీతారామరాజు. రాయమల్లు పాల్గొన్నారు.

## స్వార్థం లేని ప్రేమకు తల్లి ప్రేమ ప్రతీక

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

కొత్తగూడెం టౌన్, మే 11 - ప్రభాతవార్త:

స్వార్థం లేని ప్రేమకు తల్లి ప్రేమ ప్రతీక అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని రామవరం సెంటర్లో మదర్స్ డే సందర్భంగా జంజర్ల కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరి జీవితంలో తల్లి మొదటి స్నేహితురాలిని, మొదటి గురువని పేర్కొన్నారు. మాతృశక్తి లేనిదే సమాజం లేదని,. మహిళా శక్తి లేకుండా దేశ అభివృద్ధి జరగదని, తల్లుల అభివృద్ధే కుటుంబాల అభివృద్ధి, అదే దేశ అభి వృద్ధికి పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. కనిపెంచిన తల్లిదండ్రులు మరువవద్దని, వారిని కడదాకా కంటికిరెప్పలా కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాపు సీతాలక్ష్మీ, నాయకులు కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీను, ఎస్ కె ఫహీమ్, పాటి మోహన్, మాతంగి లింగయ్య, మాటేటి గోపాల్, గురుమూర్తి, గోపి, తూముల శ్రీనివాస్, గుత్తుల శ్రీనివాస్, ఖయూమ్, నగేష్, అంకూస్, సింగిరాల రమేష్, దాసు, జలీల్, రణధీర్, మర్రి కృష్ణ, విజయలక్ష్మి, దార లక్ష్మీ, శంకర్, దాట్ల శ్రవణ్, అలీం, అనీఫ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




## పార్టీ విస్తరణకు సిపిఐ శ్రేణులు కృషి చేయాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

కొత్తగూడెం టౌన్, మే 11 - ప్రభాతవార్త:




పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించేవిధంగా కృషి చేయడం ద్వారా పార్టీ విస్తరణకు నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలనీ సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని రామవరం సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కార్మికవర్గానికి, పేదప్రజలకు అనునిత్యం సేవలందించేది కమ్యూనిస్టు పార్టీ, ఏఐటీయూసీనేనని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐకి ఎదురులేదని, ప్రజలకు అందించిన సేవల ఫలితంగాలో రోజురోజుకు జనాదరణ పెరుగుతుందని అన్నారు. కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని, ఎమ్మెల్యే కూనంనేని కృషితో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. నాయకులు కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీను, ఎస్ కె ఫహీమ్, పాటి మోహన్, మాతంగి లింగయ్య, మాటేటి గోపాల్, గురుమూర్తి, గోపి, తూముల శ్రీనివాస్, గుత్తుల శ్రీనివాస్, ఖయూమ్, నగేష్, అంకూస్, సింగిరాల రమేష్, దాసు, జలీల్, రణధీర్, అనీఫ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

## పాలీసెట్ 2025 నిర్వహణ ఏర్పాట్లు పూర్తి

కోల్ బెల్ట్, మే 11, ప్రభాతవార్త



ఈనెల 13వ తారీఖున జరిగే పాలిసెట్ 2025 నిర్వహణకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఏర్పాట్లు పూర్తయినట్లు పాలిసెట్ 2025 జిల్లా సమన్వయకర్త, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ రమణారావు తెలిపారు. భూపాలపల్లి పట్టణంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ( 384 మంది విద్యార్థులు), ప్రభుత్వ జూనియర్ కళాశాల ( 240 మంది విద్యార్థులు), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల( 240 విద్యార్థులు ) సెంటర్లలో ఏర్పాటు చేసినట్లు, మొత్తం 864 మంది విద్యార్థులు హాజరవుతున్న ఈ పరీక్ష ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు నిర్వహించబడుతుందని, పరీక్ష ప్రారంభమునకు గంట ముందు అనగా ఉదయం 10 నుండి పరీక్షా కేంద్రంలోకి విద్యార్థులను అనుమతించడం జరుగుతుందని, నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడరు. కావున నిర్ణీత సమయం లో విద్యార్థులు పరీక్షా కేంద్రానికి చేరుకోగలరని, విద్యార్థులు తమ వెంట హెచ్ పి పెన్సిల్, బ్లాక్ బాల్ పెన్, షార్ప్నర్, ఎరేజర్ తీసుకొని పరీక్షా కేంద్రానికి హాజరు కాగలరని, ఏ రకమైన ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రంలోకి అనుమతి లేదని విద్యార్థులకు సూచించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చిట్యాల, మే 11 ప్రభాతవార్త:



మండలంలోని నైన్ పాక గ్రామానికి చెందిన బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ స్థానిక నాయకులతో కలిసి ఆదివారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన చెవుల రూపకు రూ 40 వేలు, గొర్రె గొట్టక్క కు రూ 34 వేలు, దెయ్యాల పద్మ కు26 వేలు , తొట్ల చంద్రయ్య కు 13500 ల సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరి అయ్యాయి. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో మంజూరైన చెక్కులను బాధితులకు అందించినట్లు మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ తెలిపారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కట్టకోళ్ల రాజు, మాజీ ఎస్ఎంసి చైర్మన్ నందికొండ దేవేందర్ రెడ్డి, నాయకులు మెరుగు తిరుపతి, కైరిక రాజు, మారపల్లి కుమార్, గిరిజాల శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆస్పత్రి అభివృద్ధిపై సమీక్ష

చిట్యాల, మే 11 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని సివిల్ ఆస్పత్రిలో సోమవారం అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఆస్పత్రి సూపరిండెంట్ శ్రీకాంత్ తెలిపారు. సమీక్ష సమావేశానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ లు హాజరుకానున్నట్లు తెలిపారు.

## కుంచం సైదులు వివాహానికి హాజరైన మంత్రి పొంగులేటి

రుద్రంపూర్, మే 11 - ప్రభాతవార్త:

పీవీకే 5 లో క్లర్క్ సైదులు వివాహం తల్లాడ మండలం మల్లారం గ్రామంలో ఆదివారం జరిగింది. ఈ వివాహానికి రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ వారి మిత్ర బృందం తో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగినది. ఈ కార్యక్రమం లో బుటిక రాజేశ్వర్ రావు, చిలక రాజయ్య దేవిడ్ రాజు, నాగేశ్వరావు, నాగార్జున, రాంబాబు,జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

*గార్ల, మే11 ప్రభాతవార్త:*



23సంవత్సరాల క్రితం మండల కేంద్రంలోని విశ్వశాంతి విద్యాలయంలో 10వ తరగతి వరకు కలిసి చదువుకున్న 2001-2002 బ్యాచ్ పూర్వవిద్యార్థులు కుటుంబ సమేతంగా ఒకే వేధికపై అపూర్వంగా ఆత్మీయంగా కలుసుకున్నారు. ఆదివారం స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో 23సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అపూర్వ ఆత్మీయసమ్మేళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. తొలుత విద్యాలయం కరస్పాండెంట్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యాలయ కరస్పాండెంట్ వడ్లమూడి దుర్గాప్రసాద్, బీరవెల్లి సంజీవరెడ్డి,లను, విద్యనేర్పిన నాటి గురువులు సంగిశెట్టి మాధవరావు, ఎడవల్లి యాదగిరి, కీసర రమేష్‌రెడ్డి, వీరబత్తిని శ్రీనివాసరావు, పసుపులేటి రమేష్, షేక్ మునీర్,లను పూలజల్లులతో మనసార ఆత్మీయంగా స్వాగతం పలికి, పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి పాదాభివందనం చేసి తీపిగుర్తుగా మెమొంటోలు అందించి గౌరవించారు. పూర్వవిద్యార్థులు చిన్ననాటి చదివిన చదువులు, మనం ఏస్థాయిలో ఉన్నా తెలిసి తెలియని చిన్ననాటి బంగారు దశ తిరిగి రాదని, తీపిగుర్తులను ప్రస్తుతం ఉన్న స్థాయిని మరిచి విద్యార్థి దశను గుర్తుచేసుకుంటు ప్రతిఒక్కరు తీపిజ్ఞాపకాలను నెమరవేసుకొన్నారు. కుటుంబ సమేతంగా ఆత్మీయంగా కలుసుకున్న పూర్వ విద్యార్థులు భార్య, పిల్లలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, డ్యాన్సులు, పలు గేమ్‌లను ఆడి, మథర్స్‌డే ఈరోజే కావడంతో కేక్‌కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టి సంబురాలు చేశారు. అనంతరం గురువులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. పూర్వవిద్యార్థులు, కుటుంబసభ్యులు, పిల్లలు, తదితరులున్నారు.

# గ్రామాలలో అభివృద్ధి పనలకు అందరూ సహకరించాలి

**- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ముత్యాల విశ్వనాథం**

*పాల్వంచ టౌన్, మే 11 - ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం లో కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మంజూరు చేసిన సిసి రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి పైప్ లైన్, వాటర్ ట్యాంక్ లు తదితర అభివృద్ధి పనులను సక్రమంగా వినియోగించి నాణ్యతతో నిర్మించాలని సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ ముత్యాల విశ్వనాథం అన్నారు. గ్రామాలలో నిర్మాణం చేపట్టిన, ఇంకా నిర్మాణం చేయాల్సిన అభివృద్ధి పనులను పరిశీలించేందుకు దంతెల బోర, దంతెలబోర ఎస్సీ కాలనీ, సంగం ,ఒడ్డుగూడెం, నారాయణరావుపేట, నాగారం, జగన్నాధపురం,బసవతార కాలనీ, సోముల గూడెం, లక్ష్మీదేవిపల్లి, రేగులగూడెం, తుమ్మలగూడెం, ఉల్వనూరు, మందెరికలపాడు, మొండికట్ట ,కిన్నెరసాని, యానం బైలు, పునుకుల, పుల్లాయి గూడెం, ప్రభాత్ నగర్, పాండురంగాపురం, సూరారం తదితర గ్రామాల్లో. సిపిఐ నేతలు సందర్శించి జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించి ఇంకా గ్రామాలలో నెలకొన్న సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అనునిత్యం ప్రజల కోసం అలుపెరుగని కృషి చేస్తూ... కొత్తగూడెం నియోజకవర్గానికి ఎక్కువ నిధులను రాబట్టి గ్రామాలు, పట్టణాల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్రావు, నాయకులు ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# గోపాల్ కుటుంబాన్ని పరామర్శించిన సంజీవ్ నాయక్

*బయ్యారం,ప్రభాత వార్త, మే 11.*



మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరి ఎచ్ పి గ్యాస్ ఏజెన్సీ డీలర్ బానోత్ గోపాల్ తల్లి బానోత్ సుక్కి అనారోగ్యంతో ఈ మధ్యకాలంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు సంజీవ్ నాయక్ ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మృతురాలి కుటుంబ సభ్యులు రాజ్యా ,బాలు,హనుమాన్,కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బానోతు వీరు నాయక్, లంబాడి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాజకుమార్ జాధవ్,టీఎస్ టిటిఎఫ్ కొత్తగూడెం జిల్లా నాయకులు మోహన్ రాథోడ్, బాలకృష్ణ, శివాజీ,సాయి,రవి, దేవేందర్, కిషన్,తదితరులు పాల్గొన్నారు.

# నేటి (సోమవారం) ప్రజావాణి రద్దు

**కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

మే 12వ తేదీన (సోమవారం) జిడబ్ల్యూ ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల దృష్ట్యా రద్దు చేస్తున్నట్లు జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడేనేడొక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని గమనించి గ్రేటర్ వరంగల్ నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు బల్దియా కార్యాలయానికి రాకూడదని కమిషనర్ కోరారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి!

**వ్యవసాయ కార్మిక సంఘం**

**జిల్లా నాయకులు బాణాల. రాజన్న**

*మరిపెడ మే 11 ప్రభాతవార్త:*




నెల 20వ తేదీన దేశ వ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా నాయకులు బాణాల. రాజన్న పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం మండలం లోని ఆనెపురం గ్రామంలోని వ్యవసాయ కూలీలతో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ!కేంద్రం లో మూడవ సారి అధికారంలో వచ్చిన బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందని,కార్మిక సంఘాల హక్కుల ను హరించే విధంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువస్తుందని అన్నారు. ఎనిమిది గంటల పని విధానాలను రద్దు పరిచి, 12 గంటల పని విధానం తేవడానికి చేస్తున్న కుట్రలను కార్మికులు, కర్షకులు,ప్రజలు తిప్పి కొట్టేందుకు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పఠాన్ ఇమాన్ సాబ్, నజియా, సలీమా, రామన్న, పిచ్చమ్మ మల్లికాంబ, జ్యోతి, సుజాత ,మమత, సురేష్ తదితరులు ఉన్నారు.

## మహబూబాబాద్ వార్త



# సాహిత్య పురస్కారం గ్రహీతకు ఘనసన్మానం

*మహబూబాబాద్ బ్యూరో, మే11 ప్రభాతవార్త:*



శ్రీశ్రీ కళావేధిక ఆద్వర్యంలో ఈనెల10, 11వ తేదీలలో ఏలూరు పట్టణంలో జరుగుతున్న ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలలో సింధూరం అనే కవితా గానం చేసినందుకు గాను సాహిత్య పురస్కారం అందుకున్న సంకెపల్లి శ్రీనివాసరెడ్డికి ఘనసన్మానం చేశారు. ఈసందర్భంగా సాహిత్య పురస్కారం గ్రహిత సంకెపల్లి శ్రీనివాసరెడ్డిని శ్రీశ్రీ కళావేధిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్, గజల్ శ్రీనివాస్ పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి మెమెంటో అందించారు. శుభోదయం సాహజత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ కార్యవర్గం అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వభూమిని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**-ఆక్రమించుకున్న భూమిని స్వాదీనం చేసుకోవాలి**

**-ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అద్యక్షులు గుగులోత్ భీమానాయక్**



*మహబూబాబాద్ బ్యూరో, మే11 ప్రభాతవార్త:*

జిల్లాకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఎదురుగా ఉన్న సర్వేనంబర్లు 107, 110లో 1.34గుంటలతో పాటు గ్రీన్‌ల్యాండ్, ప్రవేటు ల్యాండ్,లను ఓం నారాయణ లోయ ఆక్రమించుకున్నట్లు ఆరోపిస్తు కఠిన చర్యలు తీసుకోవాలని, 100కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని వెంటనే స్వాదీనం చేసుకోవాలని లంబాడ హక్కుల పోరాట సంఘం(ఎల్ హెచ్‌పిఎస్) రాష్ట్ర అద్యక్షులు గుగులోత్ భీమానాయక్ డిమాండ్ చేశారు. లంబాడ హక్కుల పోరాట సంఘం ఆద్వర్యంలో ఆదివారం జాతీయ ఎస్సి, ఎస్టి కమీషన్ మెంబర్ జాటోత్ హుస్సెన్ నాయక్‌కు వినతి పత్రం అందించి కోరారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ భూమిని అప్పనంగా దోచుకొని ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ నెలకు కోట్లరూపాయలు దండుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ భూమిని స్వాదీనం చేసుకొని ఆభూమిలో ప్రభుత్వ గురుకులాలు, ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించాలని సూచించారు. జిల్లా ఉన్నతాధికారులకు ఈవిషయమై ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందని ఆవేధన వ్యక్తం చేశారు. భూకబ్జాదారులపై ప్రభుత్వం చర్యలు చేపట్టేవిధంగా కృషి చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు రాందాస్ నాయక్, శంకర్‌నాయక్, భీముడు నాయక్, మోహన్ నాయక్, అనిల్, తదితరులున్నారు.

# బాడీ మెమరీ ఎప్పటికీ మర్చిపోలేం..




ప్రభాతవార్త నకిరేకల్ మే 11

బ్రెయిన్ మెమరీ మరిచిపోవడం జరుగుతుంది కానీ, బాడీ మెమరీ ఎప్పటికీ మర్చిపోలేం అందుకే పిల్లలకు శారీరక అవయవాల కదలికల ద్వారా భాషను నేర్చుకోవడం" మంచిదని అందుకు గాను అభినయ గేయాలు ఆటపాటలతో ఇంగ్లీష్ నేర్పడం వల్ల సులభంగా,అర్థమవడంతోపాటు నేర్చుకున్న అంశాలు దీర్ఘకాలం గుర్తుండి పోతాయని ప్రముఖ ఇంగ్లీష్ ఫ్లూయెన్సీ కోచ్ బి కె రెడ్డి అన్నారు, ఈరోజు చందంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిబిరాన్ని మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి గారితో కలిసి సందర్శించి విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ మెలకువలు నేర్పించారు ఈ శిబిరంలో విద్యార్థులకు రైమ్స్ (అభినయ గేయాలు) నేర్పుతున్న తీరును అభినందించారు,మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ,చందంపల్లి పాఠశాలలో విద్యార్థులు ఇంగ్లీష్ శిక్షణ తీరు అభినందనీయమని అన్నారు, ఉపాధ్యాయులందరూ సెలవులతో సంబంధం లేకుండా విద్యార్థులకు బోధన చేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయవచ్చన్నారు. ప్రభుత్వ పాఠశాలల ద్వారానే నాణ్యమైన విద్య అందుతుందని ఎంతోమంది మేధావులు, అధికారులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారేనని అన్నారు, చందంపల్లి పాఠశాలలో గత వేసవి సెలవులు మొదలైనప్పటి నుంచి జరుగుతున్న తరగతులను సోషల్ మీడియా ద్వారా గమనించి, ప్రత్యక్షంగా చూడాలని వచ్చానన్నారు,ఈరోజు శిబిరంలో ప్రధానోపాధ్యాయులు కనుకుంట్ల నవీన్ రెడ్డి,మాజీ సర్పంచ్ నూకల రఘునందన్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్పర్సన్ మునుగోటి ఎస్తేర ఉపాధ్యాయులు ఇంద్రకంటి గోవర్ధన్, వీర్లపాటి గోపయ్య, వేదాంతం ఆదిత్య, చందంపల్లి ప్రధానోపాధ్యాయులు టీచర్ల బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మదర్ తెరిస్సాడే రోజు తల్లికి సహాయం



ప్రభాత వార్త నకిరేకల్ మే 11

నల్లగొండ పట్టణ ణంలో 20వ వార్డుకు చెందిన నీలకంఠం యాదగిరి 32 సంవత్సరాలు గత కొంతకాలం కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు, డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని నకరేకల్ కు చెందిన లిటిల్ సోల్జర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బ్రహ్మదేవర నరేష్ స్వచ్ఛంద సంస్థ నుండి సహాయం అందించారు,ఆదివారము మినీ స్టేడియంలో ఆ కుటుంబానికి 20వేల రెండు వందల రూపాయలు అందించి మానవత్వం చాటుకున్నారు, ఆర్థిక సహాయం చేసిన వారందరికీ లక్ష్మ్రమ్మ లిటిల్ సోల్జర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బ్రహ్మదేవర నరేష్ బృందానికి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేశారు ,

## సమ్మర్ క్యాంప్ నిర్వహణకు ఆర్థిక సహాయం.

ప్రభాతవార్త నకిరేకల్ మే 11



చందంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ నూకల రఘునందన్ రెడ్డి గారు ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిబిరానికి హాజరవుతున్న చిన్నారులకు స్నాక్స్ మరియు స్టేషనరీ అవసరాలకు గాను రూ. 3000 రూపాయలు ఆర్థిక సహాయం,అందించారు,గతంలో ఎన్నడూ లేని విధంగా ఉపాధ్యాయులు వేసవి సెలవుల్లో విద్యార్థులకు పాఠ్య మరియు సహ పాఠ్య అంశాలు శిక్షణ ఇవ్వడం సంతోషకరం అని రఘునందన్ రెడ్డి అన్నారు, ఈ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు,ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్పర్సన్ మునుగోటి ఎస్తేర, ప్రధానోపాధ్యాయులు కనుకుంట్ల నవీన్ రెడ్డి, ఉపాధ్యాయులు ఇంద్రకంటి గోవర్ధన్ ,వీర్లపాటి గోపయ్య, వేదాంతం ఆదిత్య, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిపిఐ మండల మహాసభను జయప్రదం చేయాలి

చిట్యాల, మే 11, ప్రభాతవార్త

సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడమే కమ్యూనిస్టుల ఎజెండా అని సిపిఐ జిల్లా సమితి సభ్యులు బొడిగె సైదులు అన్నారు. ఈనెల 16న మండల పరిధిలోని గుండ్రాంపల్లి గ్రామంలో జరిగే సిపిఐ మండల 7వ మహాసభ కరపత్రాన్ని ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, దేశగొనిని బాలరాజు, గుండాల సత్తయ్య, బొల్లగిరి లింగయ్య, రావుల చిన వెంకన్న, పానుగుల శివ తదితరులు పాల్గొన్నారు.

## 20 న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

.ప్రభాతవార్త కేతేపల్లి మే 11

20 న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాల్సిందిగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు కోరారు. ఆదివారం బండ పాలెం గ్రామంలో వెంకులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ అధికారికి ఇష్టం ఉంటే యూనియన్ ఏర్పాటు చేయవచ్చు అనే పరిస్థితి ఇచ్చి పరోక్షంగా యాజమాన్యాల చేతిలో యూనియన్ ని పెట్టిందని విమర్శించారు,ే కేంద్ర కార్మిక సంఘాలు ఉద్యోగ సంఘాల ఫెడరేషన్లు రైతు సంఘాలు వ్యవసాయ కూలీ సంఘాలు, సామాజిక సంఘాలు అన్నీ కలిసి మే 20వ తేదీన దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు, ,కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకునే దాకా పోరాటాలు,కొనసాగించాలన్నారు,ఈ కార్యక్రమంలో చింతపల్లి లూర్దు మారయ్య కట్ట ప్రభాత్ చౌగొని నాగయ్య, వంగూరి వెంకన్న ,ఆదిమల్ల నాగయ్య కన్నెబోయిన వీరేష్ వంగూరుశేఖర్ ,నగర కంటి నాగయ్య ు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

చిట్యాల, మే11, ప్రభాతవార్త

ప్రజాస్వామ్య దేశంలో బానిసలుగా మార్చే, లేబర్ కోడ్స్ ను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని కోరుతూ మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు. చిట్యాలలో ఆదివారం రైస్ మిల్లు, లారీ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ సభ్యులతో కలిసి సార్వత్రిక సమ్మె కరపత్రాలను విడుదల చేశారు. ఎందరో కార్మిక నాయకులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటల విధానం తీసుకురావడం కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అజీజ్ , కొండ్రెడ్డి నరసింహ, అవిశెట్టి క్రిష్ణ,గునగంటి కృష్ణయ్య, పుల్లెంల యాదయ్య, పండుగ క్రిష్ణ,జడల ఊశయ్య, శివ, రవీందర్ రెడ్డి, అంజయ్య, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ విద్యావంతుల వేదిక మండల అధ్యక్షుడిగా సాగర్ల నరేష్

చిట్యాల రూరల్, మే 11, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన సాగర్ల నరేష్ యాదవ్ యాదవ విద్యావంతుల వేదిక (వైఐఎఫ్) చిట్యాల మండల అధ్యక్షుడుగా నియమితులయ్యారు. ఆదివారం నల్గొండ జిల్లా కేంద్రంలో జరిగిన యాదవులకు రాజకీయ అవగాహన తరగతుల కార్యక్రమంలో ఆసంఘం రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకట్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు బెల్లి నాగరాజు యాదవ్ లు ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో యాదవులను రాజకీయంగా చైతన్యపరుస్తూ వారి అభివృద్ధి, హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. తనపైన నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## డిండి యువత చేయూత

డిండి, మే 11, ప్రభాతవార్త



డ్తిండి యువత చేయూత అనే నినాదంతో డిండి గ్రామంలో ఎవరు మరణించిన కుల మత బేధం లేకుండా ప్రతి ఒక్కరికి ఎదో ఒక విధంగా సహకరించాలన్న దృఢ సంకల్పంతో 22 మంది సభ్యులతో ఈ గ్రూప్ ఏర్పడిన విషయం విదితమే. ఎడ్ల తిరుపతయ్య మరణించటం తో రూ. 10వేలను వారి కుటుంబ సభ్యులకి ఆర్థిక సహాయం అందించారు.

## ఎంసెట్ ఫలితాల్లో బుడిగె జాహ్నవి ప్రతిభ

కట్టంగూర్, మే 11, ప్రభాతవార్త



క్తట్టంగూర్ మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు బుడిగె సైదులు గౌడ్ అనూష దంపతుల కుమార్తె బుడిగె జాహ్నవి ఆదివారం విడుదలైన ఎంసెట్ ఫలితాల్లో బైపీసీ విభాగంలో 2599వ ర్యాంకును సాధించింది. కాగా జాహ్నవి ఇంటర్మీడియట్ లో బైపీసీ విభాగంలో 990 మార్కులు సాధించి చక్కటి ప్రతిభను కనబరిచిన విషయం ఇది. కాగా జాహ్నవి పదవ తరగతి ని నల్గొండ పట్టణంలోని ఎస్సార్ పాఠశాలలో చదివి 10/10 జిపిఎస్ సాధించింది. ఇంటర్మీడియట్ ను హైదరాబాద్ పట్టణంలోని ఎల్బీనగర్ లోనిశ్రీ చైతన్య కళాశాలలో బైపీసీ విభాగంలో చదివి 990 మార్కులు పొంది రాష్ట్రస్థాయిలో ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా ఎంసెట్లో తొలి ప్రయత్నంలోనే మంచిర్యాంక్ ను సాధించిన జాహ్నవిని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పలువురు అభినందించారు.

## బాలసైదులు కుటుంబానికి ఆర్థిక సహాయం

కట్టంగూర్, మే 11, ప్రభాతవార్త

ఇటీవల మృతి చెందిన మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ గోగు బాల సైదులు కుటుంబానికి టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్నరాజ్ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చింతమల్ల శ్రీనివాస్, మేకల రమేష్, బొల్లెద్దు యాదయ్య, గోగు యాదయ్య పాల్గొన్నారు.

## అరుదైన బ్లడ్ ఏ గ్రూప్ నెగిటివ్ రక్తం అందించిన మహేష్

ప్రభాతవార్త కేతేపల్లి మే 11




సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రిలో కేతపల్లి మండలం చెరుకుపల్లి గ్రామానికి చెందిన కుంచం ప్రవళిక జూ/0 మహేష్,గత 20 రోజుల క్రితం పాపకి జన్మనివ్వగా అత్యవసరముగా అరుదైన బ్లడ్ గ్రూప్ తి నెగిటివ్ రక్తం అవసరమై కుంచం రవి అన్న నన్ను సంప్రదించగా నేను వెంటనే సూర్యపేట పట్టణానికి చెందిన మహేష్ కి సమాచారం అందించిన వెంటనే కాదనకుండా వెళ్లి సాయి బ్లడ్ బ్యాంకు లో రక్తదానం చేయడం జరిగింది కావున మహేష్ అన్న గారికి ప్రాణ దాతలు ఫౌండేషన్ తరపునా మహేష్ కి ప్రవల్లిక దంపతులు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు,

## మూసే నీటిమట్టం 633.50 అడుగులు

.ప్రభాత వార్త కేతేపల్లి మే 11

నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం మూసి ప్రాజెక్టు మధ్యతరహా ప్రాజెక్టులో ఒకటైన మూసి నీటిమట్టం క్రమంగా పెరుగుతుంది, అక్కడక్కడ కురుస్తున్న వర్షాలతో శనివారం ప్రాజెక్టులోకి 450



క్యూసెక్కుల నీరు చేరింది, ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 64 5 అడుగులు కాగా ఎగువ నుంచి వస్తున్న శనివారం సాయంత్రం నాటికి నాటికి నీటిమట్టం 633.50 అడుగుల నీరు చేరింది, ప్రాజెక్టు అధికారి మధు తెలిపారు.

## పలు శుభకార్య కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల



ప్రభాతవార్త కేతేపల్లి మే 11

కేతేపల్లి మండలం ఉప్పలపహడ్ గ్రామానికి చెందిన ఎర్రుల నాగరాజు వివాహానికి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు,నకిరేకల్ మండలం మార్రూర్ గ్రామానికి చెందిన నడ్డి యాదగిరి కుమారుడిల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి హజరై చిన్నారులను ఎమ్మెల్యే వీరేశం, ఆశీర్వదించారు,నకిరేకల్ పట్టణానికి చెందిన పగిల్ల వెంకన్న కుమారై వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు, కేతేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు కాంపాటి శ్రీను, నకిరేకల్ మండల పార్టీ అధ్యక్షులు ఏసు రత్నం, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య శ్రీనివాస్, వార్డు, కౌన్సిలర్లు ,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ స్వాముల నగర సంకీర్తన

*గూడూరు, మే 11, ప్రభాతవార్త*

గూడూరులోని లక్ష్మీనారాయణస్వామివారి ఆలయంలో కొనసాగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం హనుమాన్ స్వాములు పట్టణంలో నగర సంకీర్తన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆంజనేయస్వామి విగ్రహాన్ని అలంకరించిన రథంపై ఉంచి ఊరేగింపు ముందుకు నడిపించారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి



తరలివచ్చిన హనుమాన్ స్వాములు లక్ష్మీనారాయణస్వామి ఆలయం నుండి ప్రారంభించిన శోభాయాత్రను పట్టణంలోని ప్రధాన వీధుల ద్వారా కొనసాగించారు. రామనామ సంకీర్తన, ఆంజనేయస్వామి భక్తి భజన పాటలతో, కాషాయ ధ్వజాలను చేతబూని హనుమాన్‌స్వాములు ఈ శోభాయాత్రలో పాల్గొన్నారు. భక్తి పారవశ్యంతో నృత్యాలు చేసారు. మహిళా భక్తులు కోలాటాలు వేసారు. ఇంటింటికి భక్తులు మంగళహారతులతో శోభాయాత్రకు స్వాగతం పలికారు. గురుస్వామి మేర్గ మల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శోభాయాత్రలో గురుస్వాములు బల్సుకూరి సంపత్, మడిపెద్ది శ్రీనివాస్, దేసు సురేష్, మేర్గ మధుకర్, ఎలుగొండ వెంకన్న, ఐలు వెంకటేశ్వర్లు, ఇనుముల దేవేందర్, భూక్య రవి, రవిసింగ్‌రాథోడ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ విగ్రహావిష్కరణలో రాజకీయం

*గూడూరు, మే 11, ప్రభాతవార్త*

గూడూరు బస్టాండ్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని అధికారపార్టీ నాయకులు రాజకీయం చేయడం విడ్డూరంగా ఉందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. బిఆర్ఎస్ మండల, జిల్లా నాయకులతో కలిసి ఆయన ఆదివారం నూతన అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని కేవలం బిజెపి, కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంగా చేసారన్నారు. ఆవిష్కరణ కార్యక్రమానికి బిఆర్ఎస్‌పార్టీ వారిని, దళిత గిరిజన సంఘాల వారిని ఆహ్వానించకపోవడం బాధాకరమన్నారు. అందరివాడుగా భావించే అంబేడ్కర్‌ను కొందరివాడుగా చేసే విధంగా నిర్వాహకులు వ్యవహరించారని ఆరోపించారు. రాజ్యాంగం ప్రసాదించిన సౌలభ్యంతో రిజర్వేషన్ల ద్వారా పదవులు పొంది ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్నవారు ఆహ్వానం ఉండి కూడా రాకపోవడం రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌ను అవమానపరచడమే అన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బిఆర్ఎస్‌పార్టీ మాజీ ఎంపి, మాజీ ఎమ్మెల్యేతో పాటు ప్రస్తుత మానుకోట ఎమ్మెల్సీ రవీందర్‌రావును, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డిలను ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానించకపోవడం కూడా భాధాకరమన్నారు. అందుకే బిఆర్ఎస్‌పార్టీ పక్షాన ఆదివారం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయనను గౌరవించుకున్నామన్నారు. అంబేడ్కర్‌కు నివాళులర్పించిన వారిలో బిఆర్ఎస్‌పార్టీ నాయకులు నూకల సురేందర్, చీదురు వెంకన్న, వి కటార్‌సింగ్, ఎండి రహీంపాషా, భూక్య సురేష్, బానోతు రామన్న, కాల్సాని వేణుమాధవరెడ్డి, బోడ ఎల్లయ్య, వీరన్న, శ్రీహరి, రాములు, శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## హుజురాబాద్ విద్యా కుసుమాలు రెహమాన్, సాయి వివేకానంద

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ పట్టణానికి చెందిన ఇద్దరు విద్యార్థులు ఆదివారం వెల్లడైన టిఎస్ ఎప్సెట్ 2025 ఫలితాల్లో మంచి ర్యాంకులు సాధించారు. పట్టణానికి చెందిన మహ్మద్ రిఫాహ్ ఉర్ రెహమాన్ 309 ర్యాంకు, మంచికట్ల సాయి వివేకానంద 777 ర్యాంకు సాధించారు. రెహమాన్ ఈ ఏడాది జరిగిన





జేఈఈ మెయిన్స్ లో 99.58 ఎప్సెట్ సాధించగా, సాయి వివేకానంద జేఈఈ మెయిన్స్ లో 99.41 పర్సంటేజ్ సాధించారు. రెహమాన్, సాయి వివేకానందలు జేఈఈ అడ్వాన్స్ లో భాగంగా ఐఐటి లో సీటు సాధించేందుకు కృషి చేస్తున్నారు. ఎప్సెట్ తో పాటు జేఈఈ మెయిన్స్ లో మంచి ప్రతిభ కనబర్చిన హుజురాబాద్ పట్టణానికి చెందిన రిఫాహ్ ఉర్ రెహమాన్, మంచికట్ల సాయి వివేకానంద లను తహశీల్దార్ పోతిరెడ్డి రవీందర్, పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావులకార్ వెంకటేష్, బీజేపీ సీనియర్ నేత గంగిశెట్టి రాజు, ఇన్ఫార్ సాఫ్ట్‌వేర్ వైస్ ప్రెసిడెంట్ గంగిశెట్టి రాఘవేందర్, ఫ్రాంక్లిక్ ఐటి మేనేజర్ భూపతి శ్రీనివాస్, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం నేత గంగిశెట్టి రఘు, న్యాయవాది కేతిరి శ్రీనివాస్ రెడ్డి, ఎస్.బి.ఐ సైదాపూర్ బ్రాంచ్ మేనేజర్ లింగాపురం చంద్రశేఖర్, మిడ్ మానేరు డిఈఈ బండారు సత్యనారాయణ, ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల లెక్చరర్ రాజేంద్రం, పలువురు విద్యావేత్తలు, వ్యాపారులు, ప్రముఖులు అభినందించారు.

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలికి పరామర్శ

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

ఇల్లందకుంట మండలంలో మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కోడం



రజిత ప్రమాదవశాత్తు గుడి కాలు విరుగగా మండలంలోని పాతర్లపల్లికి గ్రామానికి వెళ్లి పరామర్శించిన పిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి, ఇల్లందకుంట సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ మానుపాటి సూర్య, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## బేతిగల్ క్రికెట్ టోర్నమెంట్ కి బ్యాట్స్ అందజేత

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండల బేతిగల్ గ్రామంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ కి నర్సింగాపూర్ గ్రామానికి చెందిన అతిథి దెవలప్ మెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొమ్మిడి రాకేష్ రెడ్డి రూ. 7000 రూపాయలు అందించడం జరిగింది. గ్రామ యువత రాకేష్ రెడ్డి కి అభినందనాలు తెలుపడం జరిగింది.

## మృతుడి కుటుంబానికి రూ.3.50 లక్షలు ఆర్థికసాయం

*కేసముద్రం, మే 11, ప్రభాతవార్త*

మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కంది సుమన్ ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబానికి గ్రామస్తులు పలువురు అండగా నిలిచారు. తాము సేకరించిన మొత్తం రూ.3.50 లక్షలను సేవింగ్స్ బాండ్ల రూపంలో మృతుడి ఇద్దరు కుమార్తెలు నైతికప్రహస్విని, చతుర్వేనిల పేర్ల మీద అందజేసారు. గ్రామంలోని బడివాడుకు చెందిన వారు రూ.67 వేలు, వీరన్నగుడి బజార్‌కు చెందిన వారు రూ.18500, ఎస్ఎస్‌సి బ్యాచ్ మిత్రులు రూ.60వేలు, కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో రూ.30 వేలతో పాటు ఇతర మిత్రులు, శ్రేయోభిలాషులు అందజేసిన మొత్తంతో కలిపి రూ.3.50 లక్షలను ఆర్థికసాయంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు, ఆయన మిత్రులు పాల్గొన్నారు.






## ఘనంగా ధ్వజారోహణ వేడుక

*గూడూరు, మే 11, ప్రభాతవా*

గూడూరులోని శ్రీ లక్ష్మీ ృనారాయణ స్వామి వారి ఆలయంలో కొనసాగుతున్న వర్షిత బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి



ధ్వజారోహణ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈనెల 8 నుంచి అధ్యయన ఉత్సవాలతో ప్రారంభమైన వేడుకలు మూడు రోజులపాటు దివ్య ప్రబంధ పారాయణంతో కొనసాగగా ఆదివారం రాత్రి బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో విశ్వక్సే నారాధన నిర్వహించి పుట్ట బంగారాన్ని ఆలయానికి తరలించి యాగశాలలో అగ్ని ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. ధ్వజ పటారోహణ సందర్భంగా గరుడ ముద్ద వేడుకను కూడా నిర్వహించారు. ఆలయ అర్చకులు వేణుగోపాల చార్యులతోపాటు ప్రత్యేకంగా విచ్చేసిన అర్చకుల బృందం ఈ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులతోపాటు లక్ష్మీ ృనారాయణ స్వామి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*కేసముద్రం, మే 11, ప్రభాతవార్త*

మండలంలోని అమీనాపురం గ్రామంలో కృషి విద్యానికేతన్ హైస్కూల్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ పాఠశాలలో 2006-07 విద్యా



సంవత్సరానికి చెందిన ఎస్ఎస్‌సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరు తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని రోజంతా ఆనందంగా గడిపారు. ఆటపాటలతో సందడి చేసారు. అప్పటి గురువులు మోడెం రవీందర్, చందా గోపి, శ్రీనివాస్, రవికకుమార్, భాస్కర్, రవీందర్, కుమార స్వామిలను శాలువాలతో ఘనంగా సన్మానించి తమ గురుభక్తిని చాటుకున్నారు. ఈ వేడుకలో పూర్వ విద్యార్థులు వేణుమాధవ్, సతీస్, సల్మాన్‌ఖాన్, ప్రవీణ్, మనోహర్, రజిని, భవాని, కల్పన, సుప్రజ, కిరణ్మయి, సురేందర్, రమేష్, స్వర్ణలత, యాకలక్ష్మి, స్వప్న పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి శ్రీధర్‌బాబు

*మహదేవపూర్, మే 11, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలకేంద్రానికి చెందిన పాత్రికేయుని సోదరి వివాహ వేడుకలకు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మహదేవపూర్ పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన శ్రీధర్‌బాబు

*కాటారం, మే 11, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన తులిసేగారి రాజలింగు ఇటీవలె రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరామర్శించి ఓదార్చారు. మృతుని ఆత్మశాంతి చేకూర్చేలా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటించారు. వారితో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# ప్రభుత్వ బడుల్లో వేసవి శిక్షణ శిబిరాలు

**- వ్యక్తిగత నైపుణ్యాలకు సోపానాలు**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, మే 11 ప్రభాతవార్త :*



జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో వేసవి శిక్షణ శిబిరాలు ప్రారంభమయ్యాయని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి లో ఏదొక ప్రతిభ దాగి ఉంటుందని, దాన్ని బయటకు తీసి అందులో శిక్షణ ఇప్పించి ఆ కళ వారికి ఆర్థికంగా ఉపయోగ పడాలన్న లక్ష్యంతో ప్రభుత్వం యంగ్ ఇండియా వేసవి శిక్షణ తరగతులను ప్రారంభించిందన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో రోజురోజుకూ చదువుల్లో ర్యాంకులు, మార్కులే ప్రాధాన్యంగా మారిపోయాయన్నారు. చిన్నారులు ఎక్కువ సమయం పుస్తకాలతోపాటు టీవీలు, మొబైల్ ఫోన్లకు అతుక్కుపోతుడంటంతో వారి మెదళ్లలో ఊహాశక్తి, సృజనాత్మకత తగ్గిపోతోందని,ఏడాది పొడవునా పుస్తకాలతో కుస్తీపట్టే విద్యార్థులు, వేసవి సెలవుల్లో సమ్మర్ క్యాంప్‌ల ద్వారా ఎన్నో కొత్త నైపుణ్యాలు నేర్చుకోవాలని ప్రభుత్వ ఆలోచనలో భాగంగావేసవి సెలవుల్లోనూ విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందించడంతో పాటు వ్యక్తిత్వాన్ని మెరుగుపరుచాలని ప్రభుత్వం వేసవి శిక్షణ శిబిరాలకు శ్రీకారం చుట్టిందన్నారు. మన జిల్లాలోని జనగామ మండలంలోని కేజీబీవీ చౌడారంలో ఈనెల 5వ తేదీన ప్రారభమైన నివాస వేసవికాల శిబిరం 15రోజుల పాటు జరుగుతుందన్నారు. 6వ తరగతి నుండి 11వ తరగతి వరకు చదువుతున్న బాలికలు ఈ శిబిరంలో పాల్గొనడానికి అర్హులన్నారు. ఇప్పటివరకు దాదాపు 56మంది బాలికలు వివిధ కళల్లో శిక్షణ పొందుతున్నారన్నారు. 15రోజుల పాటు నృత్యం, సంగీతం, క్రీడలు, యోగా, స్పీడ్ మ్యాథ్స్, స్పోకెన్ ఇంగ్లిష్ వంటి కార్యాచరణల్లో శిక్షణ ఉంటుందన్నారు. నిపుణులైన సిబ్బందితో, సంరక్షకుల పర్యవేక్షణలో, స్నేహపూర్వక వాతావరణంలో క్యాంపు నిర్వహణ జరుగుతోందిక్యాంపు కోఆర్డినేటర్స్‌గా రాణి, రజిత ప్రత్యేక అధికారిణులుగా క్యాంప్‌లో ఎస్ఓలు పీఈటీలు, సీఆర్‌టీలు పీజీసీఆర్‌టీలు, నైట్ వాచ్ వుమన్‌లు నైట్ డ్యూటీలో కూడా ఉంటారని తెలిపారు.

**- ఈనెల 8నుంచి ప్రారంభమైన యంగ్ ఇండియా వేసవి శిబిరాలు..:**

విద్యార్థుల అంతర్గత సామర్థ్యాలను, సృజనాత్మకత నైపుణ్యాలను గుర్తించి వాటికి పదును పెట్టడమే లక్ష్యంగా తొలిసారిగా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో యంగ్ ఇండియా వేసవి శిక్షణ శిబిరాలను నిర్వహిస్తుందని కలెక్టర్ రిజ్వాన్‌బాషా తెలిపారు. అందుకనుగుణంగా ఈనెల 8వ తేదీ నుండి జిల్లాలో 72ఉన్నత, 9ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఈక్యాంపులను నిర్వహిస్తున్నామన్నారు. 6నుంచి 17ఏళ్ల లోపు ఉన్న బాలబాలికలు ఉదయం 8గం.ల నుంచి 11గం.ల వరకు ఇలా 15రోజుల పాటు శిక్షణ తీసుకుంటారని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సీనియర్ ఉపాధ్యాయుడు ప్రతీరోజు ఈ శిబిరాలను దగ్గరుండి పర్యవేక్షిస్తారన్నారు.

**- వివిధ అంశాలపై శిక్షణ..:** పి ల్లల ఆసక్తికనుగుణంగా కుట్లు, అల్లికలు, ఇండోర్ గేమ్స్, బొమ్మలు తయారు చేయడం, చిత్ర లేఖనం, డ్యాన్స్, సంగీతం, డ్రమ్స్ వాయించడం, పాటలు పాడడం, ఏకపాత్రాభినయం, మిమిక్రీ, స్కిట్స్, మైమ్, యాంకరింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, వేదిక్ గణితం, మౌలిక కంప్యూటర్ పరిజ్ఞానం, కథలు చెప్పడం, రాయడం, చేతిరాత అభివృద్ధి పరుచుకోవడం, వ్యక్తిత్వ వికాసం, సైన్స్ ఎగ్జిబిట్స్ తయారు చేయడం, సామాజిక సేవ, తెలంగాణ సాంప్రదాయ కళలపై శిక్షణ ఇవ్వనున్నరని చివరిరోజు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను కూడా అందిస్తున్నట్లు తెలిపారు.

**-శిక్షణకి హాజరవుతున్న విద్యార్థులకు స్నాక్స్ అందచేత..:** మొత్తం జిల్లాకి సంబందించి చౌడరాం కేజీవీబీలో 56మంది బాలికలు నివాస వేసవి శిక్షణ తరగతులకు హాజరువుతుండగా వారికోసం మొత్తం రిసోర్స్ పర్సన్‌లు 10మందిని నియమించగా యోగ, స్పీడ్ మాథ్స్, పెయింటింగ్, స్పోకెన్ ఇంగ్లీష్‌లకు 2500చొప్పున, డాన్స్ మ్యూజిక్, కంప్యూటర్ స్కిల్స్, స్పోర్ట్స్ కి 5వేలచొప్పున, క్యాంప్ కోఆర్డినేటర్, అసిస్టెంట్ కోఆర్డినేటర్‌లకు 5వేలు, 3500చొప్పున గౌరవ వేతనం ఇవ్వడం జరుగుతున్నదన్నారు. అలాగే బాలికల కోసం వందమంది కొరకు మొత్తం జిల్లా విద్యశాఖ నుండి 1,96,000రూపాయలను ఖర్చు చేస్తున్నారన్నారు.డే క్యాంప్‌లో ఇద్దరు ట్రైనర్స్‌కి 3వేలు చొప్పున, కుకింగ్, హెల్పర్‌కి ఒకవేయి రూపాయల చొప్పున గౌరవ వేతనం అందిస్తుండగా, ఒక క్యాంప్‌లోని 50 మంది బాలబాలికలకు గాను 11,250 చొప్పున, వంద మందికి 22,500 ఖర్చు చేస్తున్నామని తెలిపారు.

# పుష్కర పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని మంత్రి అసహనం..!

**-కాళేశ్వర పుష్కర పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి..**

**-రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీధర్‌బాబు**

**-ముఖ్యమంత్రి రాక సందర్భంగా బందోబస్తు పనులపై దిశానిర్దేశం**

*కాళేశ్వరం, మే 11, ప్రభాతవార్త*

పుష్కర పనుల్లో నాణ్యత పాటించాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అధికారులను ఆదేశించారు. ఆదివారం కాళేశ్వరంలో విఐపి ఘాట్, సరస్వతి మాతా విగ్రహం, జ్ఞానతీర్థం, నదిలో భక్తుల స్నానమాచరించు ప్రదేశం, టెంట్ సిటీ తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం టెంట్ సిటీలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి ముఖ్యమంత్రి రాక సందర్భంగా బందోబస్తు, పనులు పూర్తి చేయు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..పనులు చాలా స్లోగా జరుగుతున్నాయని మీరే జవాబు చెప్పాలని అన్నారు. పట్టణం మొత్తాన్ని విద్యుద్దీకరణతో ముస్తాబు చేయాలని 12 రోజులు పండుగ వాతావరణం చేయాలని సూచించారు. సరస్వతి మాత విగ్రహాన్ని పూలతో అందంగా అలంకరణ చేయాలని తెలిపారు. పిండ ప్రధాన భవనం అసంపూర్తిగా ఉందని దేవాదాయ ఇంజినీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తులు హారతి కార్యక్రమాన్ని వీక్షి ంచేందుకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులు నదిలోకి స్నానాలకు వెళ్ళడానికి తాత్కాలిక రహదారి ఏర్పాటుతో పాటు క్వియర్ మాట్ ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తులు నదిలోకి వెళ్లకుండా వెళ్లకుండా బారికేడ్స్, ప్రమాద హెచ్చరికల బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. నదిలో 50 మంది గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడంతో పాటు నాటుపడవలను సిద్ధంగా



ఉంచాలని సూచించారు. పుష్కరాలు సందర్భంగా మొట్టమొదటిసారిగా కాలేశ్వరంలో టెంట్ సిటి ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. కార్యక్రమాలు సజావుగా, సక్రమంగా పకడ్బందీగా జరిగేందుకు మినిట్ టు మినిట్ కార్యక్రమం తయారు చేయాలని సూచించారు. హారతి కార్యక్రమం పర్యవేక్షణకు దేవాదాశాఖ నుండి ప్రత్యేక అధికారులను నియమిం చాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభోత్సవానికి వస్తున్నారని అలాగే తదుపరి రోజుల్లో గవర్నర్, రాష్ట్ర మంత్రులు వచ్చే

ఆవకాశం ఉన్నందున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. మహదేవ పూర్ నుండి వీధిదీపాలు ఏర్పాటుతో పాటు డివైడర్ల మధ్యలో స్ట్రిప్ లైట్లు ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ కు సూచించారు. రహదారులకు మరమ్మత్తులు నిర్వహించాలని ఎక్కడ గుంతలు ఉండొద్దని ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల అధికారులను ఆదేశించారు. తాత్కాలిక బస్టాండ్ వద్ద తాత్కాలిక లైటింగ్, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పారిశుద్ధం చాలా ముఖ్యమని పట్టణం మొత్తం పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. మరుగుదొడ్లు పరిశుభ్రత పాటించేందుకు ప్రతి 30 నిమిషాలకు పరిశుభ్రం చేసే విధంగా పర్యవేక్షకులను నియమించాలని ఆయన ఆదేశించారు. పనులు పర్యవేక్షణకు నియమించిన నోడల్ అధికారులు పూర్తి బాధ్యత తీసుకోవాలని ఆయన ఆదేశించారు. పనులలో నాణ్యత పాటించాలని నాణ్యత పాటించకపోతే చర్యలు తప్పవని మంత్రి కాంట్రాక్టర్లను హెచ్చరించారు. ప్రత్యేక అధికారులు స్థానికంగా ఉండి పనులు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఒక్క నిమిషం కూడా కరెంటు పోవద్దని కాటారం, బీరసాగర్ నుండి విద్యుత్ సరఫరా తీసుకోవాలని అన్నారు. విద్యుత్ అంతరాయం ఏర్పడితే తదుపరి చర్యలకు ఆరు జనరేటర్ 125కేవీ జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. దేవాలయం, 100గదుల సత్రంలో జనరేటర్లు ఏర్పాటు చేయాలని దేవాదాయశాఖ అధికారులను ఆదేశించారు. భక్తులకు ప్రతి రోజు అన్నదానం చేయాలని మంత్రి స్పష్టం చేశారు. భక్తులు నదిలోకి వెళ్ళు సందర్భంలో ఎండకు కాళ్లు కాలకుండా మ్యాట్స్ ఏర్పాటు చేయాలన్నారు. రంగులు వేసేందుకు ప్రత్యేకంగా జెఎన్‌టియు నుంచి సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ట్రాఫిక్ ప్లాన్ ప్రక్కగా తయారు చేయాలన్నారు. రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకటరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, దేవాదాయ శాఖ ఆర్జెసి రామకృష్ణారావు, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూ ఎస్, వైద్య, ఆర్‌అండ్‌బి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.